

తెలంగాణ ప్రతి వార్త సంచలనం



హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 258 మంగళవారం 27 అక్టోబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

ఒప్పందమా, సైనిక చర్యా అనేది ఇంకా నిర్ణయించలేదన్న ట్రంప్

మధ్యవర్తులుగా ఖతార్, పాకిస్థాన్ దౌత్య ప్రయత్నాలు

కీలకమైన హర్మూజ్ జలసంధి వద్ద కొనసాగుతున్న ఉద్రిక్తతలు

2



ఇజ్రాయెల్ యుద్ధాలు, భద్రతా విధానాల పై అసలు వాస్తవాలు!

ఎన్నికల బరిలో నెతన్యాహు, ఆర్మీ మాజీ చీఫ్ ఐజెన్‌కాట్

ఎవరు గెలిచినా పాలస్తీనా ప్రత్యేక దేశానికి నో చెప్పే అవకాశాలు

ఇరాన్, హిజ్బొల్లా విషయాల్లో మారని కఠిన వైఖరి

2



తెలంగాణలో వడ్లకు రికార్డు స్థాయిలో ధరలు

కేసముద్రం మార్కెట్‌లో క్వింటాలు జై శ్రీరామ్ వడ్లు రూ. 5,016

సాగు తగ్గడం, పొరుగు రాష్ట్రాల నుంచి డిమాండ్ పెరగడమే కారణం

ప్రభుత్వ మద్దతు ధరను మించిపోవడంతో పౌరసరఫరాల శాఖకు సవాల్

రిటైల్ మార్కెట్‌లో కిలో బియ్యం ధర రూ. 100కు చేరిక

2



ముంబైలో ఫడ్నవీస్‌తో రేవంత్ భేటీ.. తుమ్మిడిహెట్టి పై కీలక చర్చ

తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తు పెంపు పై ప్రధానంగా చర్చ

ప్రాజెక్టు పునరుద్ధరణలో భాగంగా ముంబైలో జరిగిన సమావేశం

148 మీటర్ల నుంచి 152 మీటర్లకు ఎత్తు పెంచాలని తెలంగాణ ప్రతిపాదన

2





కేటీఆర్ కన్ను పడితే మటాషే.. ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ తీవ్ర వాఖ్యలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై తెలంగాణ ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ పేరు మార్చుకుని హీరోయిన్లతో దుబాయ్ కు వెళ్తున్నారని ఆరోపించారు. సీఎల్పీ మీడియా హాల్‌లో మాట్లాడుతూ. 'రామ్ కేటీగా, కే రామ్‌గా పేర్లు మార్చుకుని కేటీఆర్ దుబాయ్ వెళ్లారు. – మిగతా2లో

నవంబర్ 2న హైదరాబాద్‌లో బీజేపీ పాదయాత్ర

అమిత్ షా పాల్గొంటారని రామచందర్ రావు ప్రకటన

ఎస్ఐఆర్ పై బీజేపీ, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం

ఓటర్ల పేర్ల తొలగింపు పై రేవంత్‌రెడ్డికి బీజేపీ నేత సవాల్



తనూజ హత్య కేసులో రెండు టీమ్‌ల హస్తం.. సజ్జనార్ ఏమన్నారంటే..



హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఈ ఏడాది మే 7వ తేదీన విశాంత్ర ఐపీఎస్ అధికారి వినయ్ రంజన్ రే భార్య తనూజా హత్య జరిగిందని హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ పేర్కొన్నారు. ఈ ఘటన జరిగిన 15 రోజుల్లో ఇద్దరిని అరెస్ట్ చేశామని తెలిపారు.

– మిగతా2లో

ప్రధాని పై ఖర్గే వ్యాఖ్యలు.. తీవ్రంగా స్పందించిన రాంచందర్ రావు



ప్రధాని తండ్రిని ఉద్దేశించి ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు

తీవ్రంగా ఖండించిన తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు

అధికారానికి దూరమవడంతో కాంగ్రెస్‌లో అసహనం అని వ్యాఖ్య

2

ముంబైలో ఫడ్నవీస్‌తో రేవంత్ భేటీ.. తుమ్మిడిహెట్టి పై కీలక చర్చ

ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు పునరుద్ధరణ దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ప్రాజెక్టులో భాగంగా నిర్మించ తలపెట్టిన తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తుపై నెలకొన్న అడ్డంకులు తొలగించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్‌తో సమావేశమయ్యారు. ముంబైలోని సహ్యాద్రి అతిథి గృహంలో ఈ ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ భేటీలో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తును ప్రస్తుతం ఉన్న ఒప్పందం ప్రకారం 148 మీటర్లకే పరిమితం చేస్తే ఎదురయ్యే సాంకేతిక ఇబ్బందులను, అదే ఎత్తును 152 మీటర్లకు పెంచడం వల్ల కలిగే ప్రయోజనాలను ఫడ్నవీస్‌కు రేవంత్ రెడ్డి వివరించారు. ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సుమారు 2 లక్షల ఎకరాలకు గ్రావిటీ ద్వారా సాగునీరు అందించవచ్చని, తద్వారా విద్యుత్ ఖర్చు గణనీయంగా తగ్గుతుందని ఆయన తెలిపారు. బ్యారేజీ ఎత్తు పెంచితే మహారాష్ట్రలో ముంపు ఏ మేరకు ఉంటుంది, నీటి నిల్వ సామర్థ్యం వంటి సాంకేతిక అంశాలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గత ఒప్పందాన్ని పునఃసమీక్షించి, బ్యారేజీ ఎత్తు పెంపునకు అంగీకరించాలని తెలంగాణ ప్రభుత్వం మహారాష్ట్రను కోరింది.

తెలంగాణలో వడ్లకు రికార్డు స్థాయిలో ధరలు

తెలంగాణ రైతులకు ఈ ఖరీఫ్ సీజన్ సిరుల పంట పండిస్తోంది. బహిరంగ మార్కెట్‌లో వరి ధాన్యానికి ఎన్నడూ లేనంత రికార్డు స్థాయిలో ధర లభిస్తోంది. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో 'జై శ్రీరామ్' రకం వడ్లు ఏకంగా క్వింటాలుకు రూ. 5,016 పలికి ఆల్ టైమ్ రికార్డు సృష్టించాయి. రాష్ట్రవ్యాప్తంగా నల్గొండ, కరీంనగర్, ఖమ్మం వంటి జిల్లాల్లో సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 3,000 నుంచి రూ. 3,500 వరకు ధర లభిస్తుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ధరల పెరుగుదలకు కారణాలివే..

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో వరి సాగు గతేడాదితో పోలిస్తే సుమారు 14 శాతం తగ్గడం, ఎల్ నినో ప్రభావం వంటి కారణాలతో దిగుబడిపై అంచనాలు మారాయి. ఇదే సమయంలో కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు వంటి పొరుగు రాష్ట్రాల నుంచి ప్రైవేట్ వ్యాపారులు, రైస్ మిల్లర్ల నుంచి భారీ డిమాండ్ ఏర్పడింది. కొందరు వ్యాపారులు రైతులకు అడ్వాన్సులు ఇచ్చి మరీ పంటను కొనుగోలు చేస్తుండటంతో బహిరంగ మార్కెట్‌లో పోటీ పెరిగింది. ఫలితంగా, ధరలు ఆకాశాన్నంటుతున్నాయి.

ప్రభుత్వానికి సవాల్.. వినియోగదారుల పై భారం

ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే బహిరంగ మార్కెట్ ధర చాలా ఎక్కువగా ఉండటం గమనార్హం. ప్రభుత్వం ఏ-గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాలుకు రూ. 2,461 మద్దతు ధర ప్రకటించగా, ఎంపిక చేసిన 7 సన్న రకాలకు రూ. 500 బోనస్ ఇస్తోంది. దీంతో ప్రభుత్వానికి అమ్మితే రైతుకు గరిష్ఠంగా రూ. 2,961 లభిస్తుంది. అయితే, బహిరంగ మార్కెట్‌లో రూ. 3,500 ధర పలుకుతుండటంతో రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వైపు చూడటం లేదు. ఇది ప్రజా పంపిణీ వ్యవస్థ కోసం సన్న బియ్యాన్ని సేకరించాలనుకుంటున్న ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారింది. మరోవైపు, ఈ ధరల పెరుగుదల ప్రభావం సామాన్య వినియోగదారులపై పడుతోంది. రిటైల్ మార్కెట్‌లో సన్న రకం బియ్యం కిలో ధర రూ. 90 నుంచి రూ. 100కి చేరింది.

రైతుల హర్షం.. ప్రభుత్వ స్పందన

"వరికి ఒక్కసారిగా ఇంత ధర పెరుగుతుందని అనుకోలేదు. పెరిగిన ధరలతో రైతులకు ఎంతో మేలు జరుగుతుంది" అని ఓ రైతు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. కాగా, సన్న రకం బియ్యం ధరల పెరుగుదలకు ఎల్ నినో ప్రభావమే కారణమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గతంలో తాను సన్న రకం వరి సాగును ప్రోత్సహించినప్పుడు విమర్శలు వచ్చాయని, కానీ ఇప్పుడు దాని ప్రయోజనం రైతులకు అందుతోందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం 'జై శ్రీరామ్' రకంతో పాటు, ఆర్ఎన్ఆర్ వంటి ఇతర సన్న రకాలకు కూడా క్వింటాలుకు రూ. 4,300 వరకు ధర పలుకుతోంది. రాబోయే నవంబర్, డిసెంబర్ నెలల్లో పంట కోతలు పూర్తిస్థాయికి చేరిన తర్వాత ధరల తీరు ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది.

నవంబర్ 2న హైదరాబాద్‌లో బీజేపీ పాదయాత్ర

తెలంగాణలో ఓట్ల తొలగింపు అంశంపై బీజేపీ, కాంగ్రెస్ మధ్య రాజకీయ పోరు మరింత వేడెక్కుతోంది. నవంబర్ 1న ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించనున్న 'ఓట్ చోరీ' వ్యతిరేక ర్యాలీకి మరుసటి రోజే హైదరాబాద్‌లో బీజేపీ పాదయాత్ర చేపట్టనుంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా నవంబర్ 2న ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. 'లోక్‌తంత్ర బచావో – అరాజకతా హటావో' (ప్రజాస్వామ్యాన్ని కాపాడండి – అరాచకాన్ని అడ్డుకోండి) నినాదంతో ఈ యాత్ర నిర్వహించనున్నట్లు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు వెల్లడించారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్)పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని రామచందర్‌రావు ఆరోపించారు. రాష్ట్రంలో, దేశంలో అశాంతి సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ఆరోపణలకు సమాధానంగా ప్రజల్లోకి వెళ్లాలని బీజేపీ నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఓటర్ల పేర్లు తొలగిస్తున్నారన్న ఆరోపణల పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రామచందర్‌రావు సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి స్వగ్రామం కొండారెడ్డిపల్లికి తనతో కలిసి రావాలని, అక్కడ ఓటర్ల జాబితా నుంచి ఎన్ని పేర్లు తొలగించారో పరిశీలిద్దామని అన్నారు. ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించినట్లు ఆధారాలున్న కనీసం పది మంది ఓటర్ల వివరాలను చూపించాలని తెలంగాణ కాంగ్రెస్ మంత్రులను కోరారు. అర్హులైన ఓటర్లు తమ పేర్లను మళ్లీ చేర్చుకునేందుకు అవకాశం ఉందని చెప్పారు. ఎస్ఐఆర్‌లో 13 కోట్ల మంది ఓటర్ల పేర్లు తొలగించారన్న ప్రతిపక్ష వాదనలో వాస్తవాలను పరిశీలించాలని రామచందర్‌రావు అన్నారు. ఆ సంఖ్యలో మరణించినవారు, చిరునామా మారినవారు, అందుబాటులో లేనివారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు నమోదు చేసుకున్నవారు ఉన్నారని పేర్కొన్నారు. నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ 'ఓట్ చోరీ' ఆరోపణలపై భారీ ర్యాలీ నిర్వహించనుంది. ఓటర్ల జాబితాల సవరణ పై కాంగ్రెస్ సహా ప్రతి పక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండగా, బీజేపీ ఆ ఆరోపణలను ఖండిస్తోంది. ఈ నేపథ్యంలో రెండు పార్టీల కార్యక్రమాలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రామచందర్‌రావు తెలంగాణలో వర్షాభావ పరిస్థితులు, నీటి కొరతను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ నేతలు ఢిల్లీ ర్యాలీకి వెళ్లడంపై కూడా విమర్శలు చేశారు. రాష్ట్రంలోని 600కు పైగా మండలాల్లో 300కుపైగా మండలాలు కరవు పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని, హైదరాబాద్‌లో రోజుకు సుమారు 8,000వాటర్ ట్యాంకర్లకు బుకింగ్‌లు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

తనూజ హత్య కేసులో రెండు టీమ్‌ల హస్తం.. సజ్జనార్ ఏమన్నారంటే..

ఈ కేసులో మే 19వ తేదీన ఒక స్పెషల్ సిట్ ఏర్పాటు చేశామని ప్రస్తావించారు. సిట్ అనేక ప్రాంతాలకు వెళ్లి తనిఖీలు చేసిందని పేర్కొన్నారు.

మారు వేషంలో వెళ్లిన సిట్ అధికారులు..

వివిధ రాష్ట్రాల పోలీసులతో సమన్వయం చేసుకున్నామని సీపీ సజ్జనార్ తెలిపారు. నేపాళ్‌లోని నిందితుల దగ్గరకు మారువేషంలో వెళ్లి సిట్ అధికారులు చాలా రిస్క్ తీసుకున్నారని చెప్పారు. ఈకేసులో నలుగురు కీలక నిందితులను అరెస్ట్ చేశామని వెల్లడించారు. కల్పనా 10 నెలల నుంచి మాజీ ఐపీఎస్ ఇంట్లో పని చేసిందని తెలిపారు. ఆమెనే ఈ కేసులో కీలక పాత్ర పోషించిందని అన్నారు. ఐపీఎస్ భార్య హత్య కోసం బెంగుళూరు, ముంబై నుంచి ఒక టీమ్ వచ్చిందని చెప్పారు. మొత్తం ఏడుగురు ఐపీఎస్ భార్య తనూజ హత్య కేసులో పాల్గొన్నారన్నారు. రెండు టీములుగా విడిపోయి ఈ ఘాతుకానికి పాల్పడ్డారని చెప్పారు. ఐపీఎస్ భార్య నోట్లో గుడ్డలు కుక్కి, చేతులు కాళ్లు కట్టేశారని వెల్లడించారు. దీంతో ఊపిరి ఆడక తనూజ చనిపోయిందని.. చాలా కేసుల్లో ఈ నేపాలీలు నేరస్థులుగా ఉన్నారని ప్రస్తావించారు. కల్పనా, గణేశ్, చంద్ర బహుదూర్, గణేశ్ బహదూర్ షాహీలను ఇప్పుడు అరెస్ట్ చేశామని తెలిపారు.

నిందితులపై 5 నాన్‌బెయిలబుల్ అరెస్ట్ వారెంట్‌లు పెట్టాం..

ఈ నిందితులపై పెండింగ్‌లో ఉన్న 5 నాన్‌బెయిలబుల్ అరెస్ట్ వారెంట్‌లు పెట్టామని సీపీ సజ్జనార్ తెలిపారు. వీరిలో జీవన్ చంద్ అనే మరో నేపాలిని కూడా అరెస్ట్ చేశామని.. అతడిపై 8 కేసులు ఉన్నాయని అన్నారు. నేపాల్ వ్యక్తులు ఇక్కడికి వచ్చి ఇక్కడి అడ్రసుతో ఆధార్ కార్డులు తయారు చేసుకుంటు న్నారని తెలిపారు. నేపాల్ వ్యక్తులను పని వారిగా పెట్టుకుంటే నేపాల్ వెబ్‌సైట్‌లో వారి వివరాలు ఉన్నాయో, లేదో చెక్ చేసుకోవచ్చని సూచించారు. ఇదే గ్యాంగ్ బెంగుళూరు, గుర్గావ్‌లో భారీ చోరీ చేసేందుకు ప్లాన్ చేశారని వెల్లడించారు. ఈలోపే తాము పట్టుకున్నామని తెలిపారు.

సైదాబాద్ హానీ ట్రాప్ కేసులో విచారణ కొనసాగుతుంది: సీపీ సజ్జనార్

సైదాబాద్ హానీ ట్రాప్ కేసులో విచారణ కొనసాగుతుందని సీపీ సజ్జనార్ తెలిపారు. ఈ కేసులో వేలాది మందిని నిందితుడు పవన్ కుమార్ ట్రాపులోకి దించాడని అన్నారు. ఇందులో పోలీసులతో పాటు చాలా రంగాల్లో ఉండే వారు భాదితులుగా ఉన్నారని చెప్పారు. వేరే దేశాలకు చెందిన వారిని కూడా పవన్ సోషల్ మీడియా ద్వారా ట్రాప్ చేశాడని వెల్లడించారు.

కేటీఆర్ కన్ను పడితే మటాషే.. ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ తీవ్ర వాఖ్యలు

కేటీఆర్ పేరు మార్చుకుని హీరోయిన్లతో దుబాయ్‌కు వెళ్తున్నారని ఆరోపించారు. సీఎల్పీ మీడియా హాల్‌లో మాట్లాడుతూ.. 'రామ్ కేటీగా, కే రామ్‌గా పేర్లు మార్చుకుని కేటీఆర్ దుబాయ్ వెళ్లారు. ఈ ప్రయాణంలో ఇద్దరు హీరోయిన్లు సహా నలుగురు ప్రముఖులు ఆయన వెంట ఉన్నారు. హీరోయిన్లతో పాటు హైదరాబాద్ నుంచి నేరుగా దుబాయ్ వెళ్తే అందరికి తెలిసిపోతుంది కాబట్టి కేటీఆర్ బెంగళూరు, ఢిల్లీ నుంచి దుబాయ్‌కి వెళ్లారు' అని బల్మూరి వెంకట్ ఆరోపణలు చేశారు. అనంతరం కేటీఆర్‌పై బల్మూరి వెంకట్ తీవ్ర విమర్శలు చేశారు. 'వ్యక్తిగత జీవితాల గురించి మాట్లాడడం ఎందుకని ఓపిక పడుతున్నాను. ఇంట్లో బెంగళూరు, ఢిల్లీకి వెళ్తున్నాని అబద్ధాలు చెప్పి.. కేటీఆర్ దుబాయ్ వెళ్లారు. నేను చెప్పేది అబద్ధమని ఆయన తన కొడుకుపై ఒట్టేసి చెప్పగలరా..?' అని ప్రశ్నించారు. 'కేటీఆర్ ఒక రాక్షసుడు. ఆయనకు మహిళల ఉసురు తగులుతుంది. కేటీఆర్ కన్ను పడితే అంతా మటాషే. ఆయన కారణంగా తెలంగాణలో సినిమా తీయాలంటే నిర్మాతలు, డైరెక్టర్లు భయపడుతున్నారు. వారు వేరే రాష్ట్రాలకు వెళ్లి షూటింగ్ చేసుకుంటున్నారు' అని ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ మండిపడ్డారు.

కేసీఆర్‌పైనా ధ్వజం..

ఆ తరువాత బల్మూరి వెంకట్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై పలు విమర్శలు చేశారు. తెలంగాణ నీటి కొరతకు కారణం కేసీఆర్ అని ఆరోపించారు. గతంలో కేసీఆర్ వైసీపీ అధ్యక్షుడు జగన్‌తో మంతనాలు ఎందుకు నడిపారని ప్రశ్నించారు. ఆ పార్టీ ఎమ్మెల్యే రోజా దగ్గర రొయ్యల పులుసు ఎందుకు తిన్నారని నిలదీశారు.

ప్రధాని పై ఖర్గే వ్యాఖ్యలు.. తీవ్రంగా స్పందించిన రాంచందర్ రావు

ప్రధాని మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అంతటి సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న సీనియర్ నేత ఇంత దిగజారుడు భాష మాట్లాడటం అత్యంత విచారకరమని అన్నారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన రాంచందర్ రావు... గత పన్నెండున్నర ఏళ్లుగా అధికారానికి దూరంగా ఉండటంతో కాంగ్రెస్ నేతల్లో తీవ్రమైన అసహనం కనిపిస్తోందని విమర్శించారు. ఆ నిరాశా నిస్పృహల నుంచే మోదీ తండ్రిని కూడా నిందిస్తూ ఖర్గే వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. ఖర్గే మాట్లాడిన సభలో వేదికపై ఉన్న నేతల కంటే కింద ఉన్న ప్రేక్షకులు చాలా తక్కువగా ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. బీహార్‌లోని పాట్నాలో నిన్న జరిగిన ఓ కార్యక్రమంలో మల్లికార్జున ఖర్గే ప్రసంగిస్తుండగా... ఓ వ్యక్తి మోదీ ఓడిపోరంటూ నినాదాలు చేశారు. దీనికి స్పందించిన ఖర్గే.. 'మోదీ కా బాప్ భీ జాయేగా' (మోదీ అబ్బ కూడా దిగిపోవాల్సిందే) అంటూ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం రేపాయి. కేంద్ర హోం మంత్రి అమిత్ షా సహా పలువురు బీజేపీ నేతలు ఖర్గే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై పాట్నాలోని పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నేతలు ఫిర్యాదు కూడా చేశారు. దీంతో ఈ వివాదం మరింత ముదిరింది.

ఒప్పందమా, సైనిక చర్యా అనేది ఇంకా నిర్ణయించలేదన్న ట్రంప్

అమెరికా–ఇరాన్ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై తక్షణ సైనిక దాడుల విషయంలో తాత్కాలికంగా వెనక్కి తగ్గుతున్నట్లు ఆయన సంకేతాలిచ్చారు. అయితే, ఈ వివాదాన్ని దౌత్యపరమైన ఒప్పందం ద్వారా పరిష్కరించాలా? లేక సైనిక చర్యతో ముగింపు పలకాలా? అనే అంశంపై ఇంకా ఎటువంటి తుది నిర్ణయం తీసుకోలేదని ఆయన స్పష్టం చేశారు. దీంతో యుద్ధ మేఘాలు ప్రస్తుతానికి కొంతమేర తొలగినప్పటికీ, అటు దౌత్యపరమైన, ఇటు సైనికపరమైన అవకాశాలు రెండూ అందుబాటులోనే ఉన్నట్లు స్పష్టమవుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఇరు దేశాల మధ్య ప్రత్యక్ష చర్చలు నిలిచిపోయినప్పటికీ, ఖతార్, పాకిస్థాన్ వంటి దేశాల మధ్యవర్తిత్వంతో దౌత్యపరమైన సంప్రదింపులు సాగుతున్నట్లు ఇరాన్ వర్గాలు వెల్లడిం చాయి. అయితే, అమెరికా విధించిన షరతులను ఇరాన్ తోసిపుచ్చింది. ఈ నేపథ్యంలో నెలకొన్న ఉద్రిక్తతలను చల్లార్చేందుకు ఖతార్, పాకిస్థాన్ ప్రతినిధులు ఇరాన్‌లో పర్యటిస్తున్నారు. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి వద్ద ప్రస్తుతం తీవ్ర ఉద్విగ్న పరిస్థితులు నెలకొన్నాయి. అమెరికా తన నౌకాదళ దిగ్బంధాన్ని ఎత్తివేస్తే, జలసంధిని తిరిగి తెరిచేందుకు తాము సిద్ధమని ఇరాన్ రాయబారి సంకేతాలు పంపినట్లు సమాచారం. అయితే, ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్‌కు అనుబంధంగా ఉన్న మీడియా ఈ వార్తలను ఖండించింది. వెరసి, ఆ ప్రాంతంలో అనిశ్చితి కొనసాగుతూనే ఉంది.

ఇజ్రాయెల్ యుద్ధాలు, భద్రతా విధానాల పై అసలు వాస్తవాలు!

ఇజ్రాయెల్‌లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ఆ దేశ భవిష్యత్తుకే కాకుండా మొత్తం పశ్చిమాసియా ప్రాంతానికే అత్యంత కీలకంగా మారాయి. దీర్ఘకాలంగా ప్రధానిగా ఉన్న బెంజమిన్ నెతన్యాహును గద్దె దించేందుకు ఐడిఎఫ్ మాజీ చీఫ్ గాడి ఐజెన్‌కాట్ నేతృత్వంలోని 'యషార్' పార్టీ తీవ్ర పోటీ ఇస్తోంది. అయితే, నెతన్యాహు ఓడిపోయి ఐజెన్‌కాట్ అధికారంలోకి వస్తే ఇజ్రాయెల్ చేపడుతున్న యుద్ధాలు, పాలస్తీనా ప్రాంతంలోని సమస్యలు పూర్తిగా ముగిసిపోతాయా? అంటే వర్తమాన పరిణామాలు, వ్యూహాత్మక విశ్లేషణలు లేదనే స్పష్టం చేస్తున్నాయి. నెతన్యాహుకు ప్రత్యామ్నాయంగా కనిపిస్తున్న గాడి ఐజెన్‌కాట్ మృదువైన నాయకుడేమీ కాదు. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ మాజీ చీఫ్‌గా ఆయన వ్యూహాత్మక మిలిటరీ సిద్ధాంతాలకు పేరుగాంచిన వ్యక్తి. 2006 లెబనాన్ యుద్ధంలో శత్రు స్థావరాలపై విపరీతమైన మిలిటరీ బలప్రయోగాన్ని సమర్థించిన 'డాహియా డాక్ట్రిన్' వెనుక ఉన్నది ఆయనే. స్వయంగా గాజా యుద్ధంలో తన కుమారుడిని, ఇద్దరు మేనల్లుళ్లను కోల్పోయినప్పటికీ, పాలస్తీనా ప్రత్యేక దేశ ప్రతిపాదనను (టూ-స్టేట్ సొల్యూషన్) ఆయన పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు. హమాస్ సైనిక రూపురేఖలను పూర్తిగా మట్టికరిపించాలన్నదే ఆయన ప్రధాన లక్ష్యం.

ఇరాన్, గాజా, లెబనాన్‌లపై వ్యూహం మారదు!

ప్రభుత్వం మారినంత మాత్రాన ఇజ్రాయెల్ ప్రాథమిక భద్రతా విధానాల్లో పెద్దగా మార్పులు ఉండకపోవచ్చని నిపుణులు భావిస్తున్నారు. నెతన్యాహు ఇరాన్ పాలక వ్యవస్థను కూల్చాలని గళమెత్తుతుంటే, ఐజెన్‌కాట్ దౌత్యం లేదా సైనిక చర్య.. దేనిద్వారా అయినా ఇరాన్ అణ్వాయుధాలు సాధించకుండా అడ్డుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. గాజాలో శాశ్వత సైనిక ఉపసంహరణకు ఐజెన్‌కాట్ సిద్ధంగా లేరు. అయితే నెతన్యాహు కంటే ఐజెన్‌కాట్ అమెరికా, ఇతర పాశ్చాత్య దేశాల మద్దతుతో రాజీ మార్గాలు లేదా సంధి ఒప్పందాలకు కొంత సమయం ఇవ్వవచ్చు. లెబనాన్ సరిహద్దుల్లో హిజ్బొల్లా దాడులను తిప్పికొట్టే భద్రతా ప్రాంగణాల ఏర్పాటు వ్యూహం కొనసాగుతుంది.

సంపాదకీయం

వరంగల్ ముక్కలైనప్పుడు ఏమైందీ స్ఫూర్తి!



వందలేళ్ల వారసత్వం బొగ్గు కోసం బుగ్గి!' పేరుతో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ రాసిన వ్యాసం (10.10.2026) కేవలం బొగ్గు కోసం వందల ఏళ్ళ చరిత్ర గల రామప్ప దేవాలయాన్ని ప్రమాదంలోకి నెట్టడం పట్ల ఆందోళన వ్యక్తం చేసింది. ఆయనే కాదు, వరంగల్ ఉమ్మడి జిల్లా పౌర సమాజం మొత్తం ఆ ప్రాంతంలో బొగ్గు తవ్వకం నిలిపి వేయాలనీ, కాకతీయుల వారసత్వ సంపదను, రామప్ప దేవాలయాన్ని కాపాడాలనీ ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నారు. రామప్ప దేవాలయ పరిరక్షణ కోసం వినోద్‌కుమార్ ప్రజల పక్షాన నిలబడటాన్ని ఉమ్మడి జిల్లా ప్రజలు స్వాగతిస్తారు.గత ప్రభుత్వ పాలనలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్ ఉమ్మడి జిల్లాను ఆరు జిల్లాలుగా ముక్కలు చేయడాన్నే ప్రజలు ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నారు. రాష్ట్రాన్ని 33 జిల్లాలు చేస్తున్న సందర్భంగా 2016లో కేసీఆర్ వరంగల్ నగరాన్ని వరంగల్ అర్బన్ జిల్లాగాను, చుట్టుపక్కల గ్రామాలను వరంగల్ రూరల్ జిల్లాగాను ప్రకటించి 2021 వరకు పాలన కొనసాగించారు. ఆ ఏడాది మరోసారి వరంగల్ నగర పరిధిని రెండు ముక్కలు చేసి తూర్పు భాగాన్ని వరంగల్ జిల్లాగాను, పడమటి భాగాన్ని హనుమకొండ జిల్లాగాను ప్రకటించారు. తన సామాజిక వర్గ కార్పొరేట్ సంస్థకు మెడికల్ కాలేజీ అనుమతి కోసమే ఇలా వరంగల్ నగరాన్ని రెండు జిల్లాలుగా విడదీశారు. పది కిలోమీటర్ల దూరంలో రెండు కలెక్టరేట్లను, పోలీసు కార్యాలయాలను ఏర్పాటు చేశారు.వరంగల్ నగరంలో కాకతీయుల కాలం నాటి వారసత్వం విస్తరించి ఉందని వినోద్‌కుమార్‌కు తెలియనిది కాదు. రామప్ప దేవాలయం, పాకాల, లక్నవరం సరస్సులు, ధర్మసాగరం ఘనపురం భద్రకాళి చెరువులు, వందలాది గొలుసు కట్టు చెరువులు, వేయి స్తంభాల గుడి, శంభుని దేవాలయం... ఇదంతా కాకతీయ వారసత్వంలో భాగమే. వరంగల్లు, హనుమకొండ, కాజీపేట మూడు నగరాలు కలిసి వరంగల్ నగరంగా ఖండాంతరాలలో ప్రసిద్ధి. వరంగల్ హనుమకొండ మధ్యలో నిజాం కాలం నుండి అత్యంత పేరు ప్రతిష్ఠలు కలిగిన, రకరకాల కుటీర పరిశ్రమల్లో ఖైదీలకు శిక్షణ ఇచ్చే వ్యవస్థగా ఎదిగిన, సకల సదుపాయాలతో అభివృద్ధి చెందిన వరంగల్ జైలును కేసీఆర్ ఆదేశాలతో రాత్రికి రాత్రే నేలకూల్చారు. జైలు కూల్చివేత వరంగల్ ప్రజలకే కాక ఉత్తర తెలంగాణ ప్రజలకు కూడా నచ్చలేదు.వెయ్యి మందికి పైగా ఖైదీలను, 400 మంది జైలు ఉద్యోగులను హుటాహుటిన ఇతర ప్రాంతాలకు తరలించారు. 67 ఎకరాల జైలు భూమిని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు అత్యధిక వడ్డీ రేటు వద్ద కుదువపెట్టి రూ.1100 కోట్ల అప్పుతో కాంట్రాక్టులూ కమీషన్ల కొరకు వైద్యశాల నిర్మాణం ప్రారంభించారు. వరంగల్‌లో మరో జైలు నిర్మాణం ఈనాటికీ జరగలేదు. ఈ అనాలోచిత చర్యవల్ల ఉత్తర తెలంగాణ ఖైదీలు, రిమాండ్ ఖైదీలు, వారి కుటుంబ సభ్యులు, జైలు ఉద్యోగులు, వారి పిల్లలు అష్టకష్టాల పాలైనారు. వరంగల్ నగరాన్ని రెండు జిల్లాలుగా విడగొట్టమనీ, జైలును కూలగొట్టమనీ, అప్పు తెచ్చి దవాఖాన కట్టమనీ నగర ప్రజలు ఏనాడూ మన మాజీ ముఖ్యమంత్రిని కోరలేదు. ఇవన్నీ చేసిన ఆ ముఖ్యమంత్రి ప్రజలు అడిగిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్‌నూ, హైదరాబాద్ వరంగల్ ఇండస్ట్రియల్ కారిడార్ నిర్మాణాన్నీ మాత్రం చేపట్టలేకపోయారు.రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరంగా వరంగల్ ఎదుగుతుందని రాష్ట్ర సాధన ఉద్యమ సందర్భంలో ఉమ్మడి జిల్లా ప్రజలు, ఉద్యమకారులు, మేధావులు భావించారు. కానీ నేడు వరంగల్ జిల్లా ఏ అభివృద్ధికీ నోచుకోకపోగా, సిద్దిపేట సిరిసిల్లతో పోలిస్తే మరింత వెనుకబడిపోయింది. ఓరుగల్లు ప్రజలు నిజాం, వారి తొత్తుల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటంలో ముందువరుసలో నిలబడ్డారు, తెలంగాణ రాష్ట్ర సాధనలోనూ ముందు నిలిచారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలు అమలుచేస్తున్న అధికార పార్టీలను మట్టిగరిపించిన సత్తా ఉన్నవారు.బోయినపల్లి వినోద్‌కుమార్ 2004లో వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి టీఆర్ఎస్ అభ్యర్థిగా ఎన్నికైనారు. లోక్‌సభ అభ్యర్థిగా కరీంనగర్ నుంచి ఓటమి పొందిన తర్వాత 2018 నుంచి 2023 వరకు తెలంగాణ ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులుగా క్యాబినెట్ హోదాలో బాధ్యతలు నిర్వర్తించారు. ఇదే కాలంలో ఎర్రబెల్లి దయాకర్‌రావు వరంగల్ జిల్లా నుంచి కేసీఆర్ ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రిగా పనిచేశారు. ఈ ఇద్దరూ కాకతీయుల వారసత్వ సంపదపై అవగాహన ఉన్నవారే. వరంగల్ ఉమ్మడి జిల్లా రాజకీయ చైతన్యం గురించి తెలిసినవారే.రామప్ప దేవాలయ వారసత్వ సంపదను కాపాడాల్సిందే. కానీ ఈ జిల్లా నాయకులకు ఇదే స్ఫూర్తి వరంగల్ నగరాన్ని రెండు ముక్కలు చేసినప్పుడూ, జైలును కూల్చిన సందర్భంలోనూ ఉంటే ఎంతో బాగుండేది. కాకతీయ వారసత్వ సంపదకు నిలువుటద్దంగా నిలిచిన ఓరుగల్లు నగరాన్ని రెండు ముక్కలు చేస్తున్న సందర్భంలో ముఖ్యమంత్రికి అతి సమీపంగా అధికారాన్ని పొందిన బోయినపల్లి వినోద్‌కుమార్, ఎర్రబెల్లి దయాకర్ రావులు ప్రజల మనోభావాలకు అద్దం పడుతూ కేసీఆర్‌కు నచ్చచెప్పాల్సింది. ఈ ఇద్దరి నాయకుల మౌనం వరంగల్ ప్రజలకు తీరని అన్యాయం చేసింది. ప్రస్తుతం ప్రధాన ప్రతిపక్ష పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్న ఈ నాయకులు జరిగిన నష్టాన్ని ఎలా నివారిస్తారో మహానగర ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత కూడా ఉందని వరంగల్ పౌర సమాజం గుర్తు చేస్తున్నది.

రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సేవలు అందించడమే పీఎం రహత్, పి ఎం రహవీర్ పథకం ప్రధాన లక్ష్యం





-పథకం అమలుపై జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ సమీక్ష

సూర్యాపేట, అక్టోబర్ 26(బ్యూరో చీఫ్ వై వి)

రోడ్డు ప్రమాద బాధితులకు సత్వర వైద్య సేవలు అందించి ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం రహత్ (PM RAHAT), పి ఎం రహ వీర్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు సకాలంలో వైద్యం అందేలా గుర్తించిన ఆసుపత్రులు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచిం చారు. సోమవారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ ఆధ్వర్యంలో పీఎం రహత్ పథకం, పి ఎం రహ వీర్ పథకం అమలు, రోడ్డు ప్రమాదాల నివారణ, క్షతగాత్రులకు సత్వర వైద్య సేవలు అందించే అంశాలపై జిల్లా అధికా రులతో పాటు గుర్తించిన ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు, యాజవ న్యాలు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం, ప్రమాద బాధితులకు తక్షణ సహాయం అందించడమే లక్ష్యంగా పలు పథకా లను అమలు చేస్తున్నాయని తెలిపారు. ఇందులో భాగంగా రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో వైద్య సేవలు అందించేందుకు ప్రవేశ పెట్టిన ఈ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవం తంగా అమలు చేయాల్సిన బాధ్యత సంబంధిత అధికా రులపై ఉందన్నారు. పీఎం రాహత్ పథకంలో భాగముగా రోడ్డు ప్రమాద బాధితులకు గరిష్ఠంగా 1,50,000 వరకు నగదు రహిత వైద్యం. ప్రమాదం జరిగిన తేదీ నుంచి గరిష్టంగా 7 రోజుల వరకు. ఏ రకమైన రహదారిపై జరిగిన ప్రమాదానికైనా వర్తిస్తుంది అనుమతించబడిన రెఫరల్ పరిస్థితులు మినహా, బాధితుడిని ప్రమాదం జరిగిన 24 గంటలలోపు మొదటిసారి ఆసుపత్రిలో చేర్చాలి. అత్యవసర సహాయం: 112 మరియు 108 నెంబర్ కు కాల్ చేయాలని అన్నా రు. సూర్యాపేట జిల్లాలో మొత్తం 38 ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులను గుర్తించడం జరిగిందని తెలిపారు. రోడ్డు ప్రమాదం సంభవించినప్పుడు క్షతగా త్రులను వీలైనంత త్వరగా సమీపంలోని గుర్తించిన ఆసుపత్రికి తరలించి, అవసరమైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రమాద బాధితులకు అత్యవసర చికిత్స అందిం చడంలో ఎలాంటి జాప్యం జరగకుండా ఆసుపత్రుల యాజ మాన్యాలు, వైద్యులు, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రోడ్డు ప్రమా దాల్లో ప్రాణనష్టాన్ని తగ్గించడంతో పాటు ప్రమా దాలు జరగకుండా నివారించడమే ప్రధాన లక్ష్యం గా అన్ని శాఖల అధికారులు సమష్టిగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. రహదారులపై ప్రమాదాలకు కారణ మయ్యే అంశాలను గుర్తించి, వాటి నివారణకు అవస రమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

-రహవీర్ పథకంపై అవగాహన కల్పించాలి..

రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి తక్షణ సహాయం అందించే పౌరులను గుర్తించి ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రహవీర్ (ృష్ట్ర-ఎవవతీ) పథకం గురించి కలెక్టర్ వివరిం చారు. ఈ పథకం లో ముఖ్యంగా రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేసి ఆసుపత్రికి చేర్చే మంచి సమారిటన్లకు సంబంధించిన పథకం.ప్రమాద బాధితుడిని గోల్డెన్ అవర్ (మొదటి గంట) లోపు ఆసుపత్రికి చేర్చిన వారికి 25,000 నగదు బహుమతి ం ప్రశంసా పత్రం ఇస్తారని ఒక వ్యక్తికి ఏడాదిలో గరిష్ఠంగా 5 సార్లు బహుమతి పొందవచ్చు అని ఏటా ఎంపికైన 10 మందికి జాతీయ స్థాయిలో 1,00,000 చొప్పున అవార్డు ఇస్తారని సహాయం చేసినవారికి చట్టపర మైన రక్షణ వారి అనుమతి లేకుండ విచారణ ఉండదని అన్నారు. ప్రమాద సమయం లో క్షతగా త్రులకు సహాయం చేసి, వారిని సకాలంలో ఆసుపత్రికి తరలించడంలో కీలక పాత్ర పోషించే పౌరులను ఈ పథకం కింద గుర్తించి, నిబంధనల ప్రకారం ప్రోత్సాహకాలు, పురస్కారాలు అందించే అవకాశం ఉందన్నారు. రోడ్డు ప్రమాద బాధితు లకు సహాయం చేయడానికి ప్రజలు ముందుకు వచ్చేలా విస్తృతంగా అవగాహన కల్పిం చాలని సూచించారు. ప్రమాదం జరిగినప్పుడు బాధిత ులకు సకాలంలో సహాయం అందించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడ వచ్చని తెలిపారు. జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపా రు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్లను గుర్తించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వ యం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో పరిశీల నలు నిర్వహి స్తున్నామని చెప్పారు. ప్రమాదాలకు కారణాలను విశ్లేషించి, వాటిని నివారించేందుకు అవసరమైన చర్యలు చేపడు తున్నామని వివరిం చారు. రోడ్డు భద్రతా నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, వాహన దారులు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయకుండా బాధ్యతా యుతంగా వ్యవహరించాలని సూచించారు. పోలీస్ శాఖతో పాటు రవాణా, వైద్య, రహదా రులు మరియు ఇతర సంబంధిత శాఖలు సమన్వ యంతో పనిచేస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఆసుపత్రులు, శాఖల అధికారులు సమన్వయంతో పనిచే యాలి... పీఎం రహత్ పథకం అమలులో భాగం గా గుర్తించిన ఆసు పత్రులు బాధితులకు సత్వర వైద్య సేవలు అందిం చేందుకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత అధికారులు పథకం అమలును నిరంతరం పర్యవేక్షించాలని, క్షతగాత్రులకు వైద్య సేవలు అందించడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశిం చారు. రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రమాద బాధి తులకు తక్షణ వైద్యం, ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడం వంటి అంశాల్లో అన్ని శాఖల అధికారులు సమష్టిగా పనిచేయాలని కలెక్టర్, ఎస్పీ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ బి హరిసింగ్, డి ఆర్ ఓ ప్రేమ్ రాజ్, ఆర్ టి ఓ పురుషోత్తం రెడ్డి, డి పి ఓ యాదగిరి, డిఎం అండ్ హెచ్ ఓ పి వెంకటరమణ, చీఎ-65 అధికారులు, ఆర్ డి ఓ లు శ్రీనివాసులు, సూర్య నారాయణ, ట్రైనీ డిప్యూ టీ కలెక్టర్లు రవితేజ, అనూష, జి జి హెచ్ సూపరింటెండెంట్ శ్రవణ్, గుర్తించిన ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు, యాజమాన్యాలు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నాయకపోడు తెగ జనాభాను ప్రభుత్వం సరిగ్గా గుర్తించాలి

-తెగ అభివృద్ధికి ప్రతి గ్రామంలో కమిటీలు ఏర్పాటు చేస్తాం: జిల్లా అధ్యక్షుడు మంగి నలిన్

కోరుట్ల:

ఆదివాసీ నాయకపోడు తెగ అభివృద్ధి, సంక్షేమం, సంఘటిత శక్తిని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం జగిత్యాల జిల్లా సర్వసభ్య సమావేశం కోరుట్ల మండలంలోని నాయకపోడు సంఘ భవనంలో నిర్వహించారు. ఈ సమావేశంలో తెగ ఎదుర్కొంటున్న సమస్యలు, జనాభా గుర్తింపు, గ్రామస్థాయిలో సంఘ కమిటీల ఏర్పాటు, భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్ర మాలపై చర్చించారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు మంగి నలిన్ మాట్లాడుతూ, ప్రభుత్వం నాయకపోడు తెగ జనాభాను తక్కువగా చూపిస్తోం దని అన్నారు. జగిత్యాల జిల్లాలో సుమారు 60 గ్రామాల్లో నాయకపోడు తెగ ప్రజలు నివసిస్తున్నారని పేర్కొన్నారు. తెగ జనాభాకు సంబంధించి సరైన గుర్తింపు లభించాల్సిన అవసరం ఉందని, తద్వారా అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు అందేలా కృషి చేయ వచ్చని తెలిపారు.నాయకపోడు తెగ ప్రజల సమస్య లను గుర్తించి, వాటి పరిష్కారానికి సంఘం నాయ



కులు, సభ్యులు సమష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రతి గ్రామంలో కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. గ్రామాల్లోని నాయకపోడు కుటుంబాలను సంఘంతో అనుస ంధానం చేసి, వారి సమస్యలను తెలుసుకుంటూ, తెగ అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలను ప్రణాళికా బద్ధంగా నిర్వహిస్తామని తెలిపారు.తెగ ప్రజల్లో ఐక్యత, చైతన్యం పెంపొందించడంతో పాటు సామా జిక, విద్యా, ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సమావేశంలో అభిప్రాయపడ్డారు. సంఘం కార్యక లాపాల్లో యువతను భాగస్వాములను చేస్తూ, గ్రామ స్థాయిలో ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలు చేప ట్టాలని చర్చించారు. నాయకపోడు తెగ హక్కులు, అభివృద్ధి అంశాలపై సంఘం తరఫున నిరంతరం కృషి చేస్తామని నాయకులు పేర్కొన్నారు.సమావేశంలో పాల్గొన్నవారు: సంఘం జిల్లా అధ్యక్షుడు మంగి నలిన్, కార్యనిర్వాహక అధ్యక్షుడు బొమ్మిడి రాజేష్, ప్రధాన కార్యదర్శి బట్టిపెల్లి రాజు, కోశాధికారి మంగి శేషాద్రి, ఉపాధ్యక్షులు దివ్వి రాజు, బిచ్చల గంప గంగారాం, మట్ట రాజేష్, ఎదుల మహేష్, సంయుక్త కార్యదర్శులు నారే ప్రవీణ్, మెట్టు అశోక్, బట్టిపెల్లి గోపాల్, గోపి హరీష్, సాంస్కృతిక కార్యదర్శులు మాదాడి దీపక్, సంద్రుగు ధర్మేందర్, కార్యవర్గ సభ్యుడు సిద్దాల రాము , రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మెట్టు భూమన్న, మరియు జగిత్యాల జిల్లా గౌరవ సలహాదారు లు ప్రభాకర్ మరియు మద్దికుంట భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న జనసేన నాయకులు : ప్రేమకుమార్

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 26



కూకట్ పల్లి నియోజకవర్గం మోతినగర్ లో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థాన ఆలయ ప్రాంగణంలో శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి విగ్రహ ప్రాణప్రతిష్ఠ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి దేవాలయ కమిటీ సభ్య ల ఆహ్వానం మేరకు జనసేన రాష్ట్ర జాయినింగ్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆలయ ఈఓ నరేందరరెడ్డి రాఘవేం ద్రరావు ప్రేమ కుమార్ ని పూలమాలతో మరియు శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ ప్రాణప్రతిష్ఠ మహోత్సవాన్ని శబరిమల మేల్‌శాంతి మాలిగ పురో త్తమ దేవాలయం బ్రహ్మశ్రీ పి.జి. మురళి నంబూద్రి దివ్య సమక్షంలో, వేదమంత్రోచ్ఛారణల నడుమ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయ కులు కొల్లా శంకర్, బడే విశ్వేశరరావు, చిట్టి బాబు, రామకృష్ణ మరియు ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు, అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

మండలంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

తెహెల్కా న్యూస్ భువనగిరి26-10-2026.



పోచంపల్లి మండలలోని పిలా యిపల్లి,జగత్‌పల్లి గ్రామాల్లో పి ఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంబించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ. రైతులు కష్టపడి పండించిన ప్రతి గింజకు తగిన మద్దతు ధరలభిం చేలా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ను ఏర్పాటు చేస్తోందని తెలి పారు.రైతులు దళార ులను ఆశ్ర యించకుండా,ప్రభుత్వం ఏర్పా టు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి లబ్ధిపొందాలని కోరారు.రైతులకు ఎలాం టి ఇబ్బం దులుకల గకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావు గా జరిగేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి, జూలూరు పిఎసిఎస్ చైర్మన్లు పాక మల్లేష్ యాదవ్,కళ్లెం రాఘు వరెడ్డి,స్థానికసర్పంచులు మహాలక్ష్మి దానయ్య,గీతా-మహేష్, గసీనియర్ కాంగ్రెస్ నాయ కులు సామా మధుసూదన్ రెడ్డి, మో హన్ రెడ్డి,అంబరీష్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పునూతల వెంకటేష్,పిఎసి ఎస్ వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు,సంబం ధిత శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల త్యాగాల కు ఘన నివాళి

-రక్తదానం ద్వారా ప్రాణదానం చేయడం అభినందనీయం

-223 మంది స్వచ్ఛంద రక్తదానం

-పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మెగా రక్తదాన శిబిరం

తెహెల్కా న్యూస్ భువనగిరి26-10-2026.



జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల వారోత్స వాలను పురస్కరించుకొని సోమ వారం భువనగిరి పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,యాదాద్రిభువనగిరి జిల్లా శాఖ సహకారంతో మెగా రక్తదా న శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీ ఎస్ ఈశిబిరాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మొత్తం 223 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..ప్రజల రక్షణ,దేశ భద్రత కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తించి అమరులైన పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివని పే ర్కొన్నారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడేందుకు పోలీసు సిబ్బంది, యువత ముందుకు రావడం అభినందనీ యమన్నారు. రక్తానికి ప్రత్యామ్నాయం లేదని, రక్తదానం ద్వారానే అత్యవసర పరిస్థితుల్లో రోగులకు,ప్రమాద బాధితులకు అవసరమైన రక్తా న్ని అందించగలమని తెలిపారు. యువత రక్తదానంపై అవగాహన పెంపొందించుకొని, స్వచ్ఛంద రక్త దాన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. రక్తదానం అనేది ఒకరి ప్రాణాలను కాపాడటమే కాకుండా, మాన వతా విలువలను చాటిచెప్పే గొప్ప సేవ అని అన్నారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీయా దాద్రి భువనగిరిజిల్లా చైర్మన్ సద్ది వెంకటరెడ్డి మాట్లాడుతూ... పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించడం వారి త్యాగాలకు అర్థవంతమైన నివాళి అని పేర్కొన్నారు. పోలీసు అమ రవీరుల సేవలను, త్యాగాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని, అమరవీరుల కుటుంబాలకు సమాజంలోని ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. కార్యక్రమం ప్రారంభంలో పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిం చుకుంటూ అధికారులు, సిబ్బంది, ఇతర ప్రతినిధులు ఒక నిమిషం మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. హైదరాబాద్ విద్యానగర్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణ, ఆర్మ్ రిజర్వ్ అదనపు ఎస్పీ వినోద్ కుమార్,యాదగిరిగుట్ట డీఎస్పీ శ్రీనివా స్ నాయుడు,భువనగిరి డీఎస్పీ రవీందర్, చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్ రెడ్డి, భువనగిరి ట్రాఫి క్ డీఎస్పీ ప్రభాకర్ రెడ్డి,పోలీస్ హెడ్‌క్వార్టర్స్ ఏఆర్ డీఎస్పీ సురేష్, జిల్లాలోని పలువ ్రు సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది ఇండి యన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, జిల్లా ట్రెజరర్ ఎం.ఏ.రహీం,జిల్లా డైరెక్టర్లు జె. అంజయ్య, యి. రాంరెడ్డి,కే.ప్రభా కర్ రెడ్డి, ఈ. లావణ్య కే.చంద్రశేఖర్, డాక్టర్ ఏ.అనిల్ కుమార్, ఎం.వెంక టేశ్వర్ రెడ్డి, ఈ. రామ చంద్రారెడ్డి, ఎస్.ఎన్.చారి, ప్రతి నిధులు ఎస్పీ ఉపేందర్, స్పందన, వై.పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులలో తప్పుడు ముద్రణలను సరిచేయాలి

-బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం.

తెహెల్కా న్యూస్ భువనగిరి26-10-2026.



భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులలో స్థానికత వార్డు సంబంధించిన తప్పుడు ముద్రణ ఉన్న సందర్భంగా సరిచేసి ప్రజలకు అందించాలని అదనపు కలెక్టర్ వెంకరెడ్డికి,భువనగిరి తాసిల్దార్ కి వినతి పత్రం అందనించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షు లు రత్నపురం బలరాం,కౌన్సిలర్ బండారు స్వర్ణలత మాట్లాడు తూ.. స్మార్ట్ రేషన్ కార్డ్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏదో ప్రతిష్టా త్మకంగా పంపిణీ చేస్తున్నామం టూ తప్పుల తడకగా వార్డ్ లకు సంబంధం లేకుండా రేషన్ కార్డులు ఉండడంవల్ల పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారని స్థానికతకు ప్రతివిషయా నికి రేషన్ కార్డుతో పని జరిగే సం దర్భం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం వారి ఫోటోల ముద్రణల కోసం మాత్రమే స్మార్ట్ రేషన్ కార్డ్ అం టూ ఎన్నికల హామీలను తుంగలో తొక్కి ప్రజలను మభ్యపెడు తూ తప్పుదారిపట్టిస్తూ కాలయా పన చేయడమే కాంగ్రెస్ ప్రభు త్వం యొక్క అసలు స్వరూపమ ని,ప్రజలకు చౌక ధరల దుకాణం ద్వారా కేంద్ర ప్రభుత్వం అందించే సబ్సిడీ శాతం రాష్ట్ర ప్రభుత్వ అందించే సబ్సిడీ శాతం ముద్రిం చి ప్రజలకు అందించాలని వెంట నే మీ ఫోటోలను తొలగించాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపా ధ్యక్షులు కొల్లోజు సతీష్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి,కార్యదర్శి కొలిచెల్లిమా మిల్లికార్జున్, నాగ రాజు,పాశం అక్షిత్,జారిపోతుల భరత్ కుమార్, మామి డోజ పవన్,పెంటబోయి న నాగ రాజు, ఎంగి ప్రేమలత, రామ్ చందర్రావు, బొల్లారం మధు కొత్త ప్రభాకర్,మర్రి శివకుమార్, పాక మహేష్,వాస నాయి,గొర్ల ఆనంద్,దండబోయిన మహేష్, కుమార్, నవీన్,శ్రవణ్‌ఈశ్వర్,సందీప్, తదితరులు పాల్గొన్నారు

తిరుమల శ్రీవారిని దర్శించుకు న్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వి ప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్లఐలయ్య



తెహెల్కా న్యూస్ భువనగిరి26-10-2026.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుమ ల తిరుపతి శ్రీవేంకటేశ్వరస్వామి వారి ని తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వవిప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషా లతో,ఆయురారోగ్యాలతో జీవిం చాలని,తెలుగు రాష్ట్రాలు అభి వృద్ధి,సంక్షేమ రంగాల్లో మరింత ముందుకు సాగాలని స్వామి వారిని ప్రార్థించారు. ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల ప్రజల మధ్య అన్యోన్యత,సోదర భావం ఎల్లప్పుడూ కొనసాగాల ని ఆకాంక్షించారు. అలాగే, పసిఫిక్ మహాసముద్రం లో ఏర్పడిన ఎల్‌నినో ప్రభావం తొలగిపోయి సమృద్ధిగా వర్షాలు కురిసి,రైతులు సుభిక్షంగా ఉండా లని,ప్రజల ందరికీ ప్రకృతి అను కూలించి రాష్ట్రాలు పాడిపంటల తో కళకళలాడాలని శ్రీ వేంకటేశ్వ ర స్వామివారిని వేడుకున్నారు.

శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి కామరాతిదేవి కళ్యాణ మహోత్సవం

-ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.



ఎల్బీనగర్,అక్టోబర్ 26,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

చంపాపేట్ డివిజన్ పరిధిలోని కర్మాన్ ఘాట్ లోని శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి కామరాతిదేవి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికి, శాలువాతో సత్కరిం చారు. అనంతరం నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్ర మాలు మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిం చడంతో పాటు ప్రజల్లో ఐక్యత, భక్తిభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొ న్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండా లని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గీతా పనివారుల సంగం 69వ, వార్షికోత్సవాల ముగింపు కార్యక్రమం



ఎల్బీనగర్,అక్టోబర్ 26,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

గీతా పనివారుల సంగం69 వార్షికోత్సవాలు ముగింపు కార్యక్రమం భాగం గా ఉత్సవాన్ని ఎస్.కే.డాంగే భవన్ నాగోల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బొమ్మగాని నాగభూషణం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ 69 వ, సంవత్సరాల గీతా పనివారుల సంఘం ఆధ్వర్యంలో అనేక హక్కులను ధర్మభిక్షం మాజీ ఎం.పీ నాయకత్వం ద్వారా సాధించుకున్నాం కార్మికునికి ఎక్స్గ్రేషన్ సొసై టీలు టీఎస్పీలను మరియు నీరా లాంటి ప్రాజెక్టులను మన సంఘం ద్వారా పోరాడి సాధించుకోవడం జరిగింది. ప్రభుత్వాలు సంక్షేమ పథకాలతో పాటు మరి నీరా లాంటి ప్రాజెక్టులను స్కిల్ యూనివర్సిటీలో గీతా ప్రత్తిదారులకు శిక్షణ అందే విధంగా మార్కెట్ ద్వారా గీతా వృత్తిని అభివృద్ధికి ప్రణాళికను రూపొందించి, శిక్షణ కోర్సులను నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోయపల్లి రాములు గౌడ్, కిషోర్ గౌడ్, మల్లేశం గౌడ్, సిహెచ్ రాములు గౌడ్,సంతోష్ మహబూబ్ యాదయ్య, రఘు, సిహెచ్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి పార్టీ జిల్లా కార్యాలయం లో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి

తెహెల్కా న్యూస్ భువనగిరి26-10-2026.



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఎస్సీ మోర్చా పిలుపు మేరకు బిజెపి పార్టీ జిల్లా కార్యాలయం మహర్షి వాల్మీకి జయంతి సంద ర్భంగా వారికి నివాళులు అర్పిం చడం జరిగింది. ఎస్సీ మూర్చ జిల్లా అధ్యక్షుడు చెరుకు వెంకటే ష్ ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెంద మహేం దర్ గుప్త కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. భారతదేశం యొక్క చరిత్రలో వాల్మీకి మహర్షిది ముఖ్యమైన పాత్ర ఉందని భారతదేశానికి అతి ముఖ్యమైన గ్రంథాన్ని అం దించిన వ్యక్తిగా చరిత్రలో నిలిచి పోయే గ్రంథాన్ని భారతదేశానికి అందించినందుకు అలాగే తన నోటి ద్వారా పలికిన మొదటి పదంగా నిలిచిపోయే జైశ్రీరామ్ అనే పదానికి నేడు భారతదేశం లో ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్ల బండి కృష్ణ చారి, ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు కోళ్ల బిక్షపతి బండారు లోకేష్,కానుకుంట్ల ర మేష్ కోటి,ఎరుపుల శివప్రసాద్ కొల్లోజు సతీష్, కొలిచెల్మా మల్లేష్, బండారి శివశంకర్,ఎర్రవెల్లి నాగరాజు యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు మామిడోజు పవన్ స్వామి, మహేష్, మర్రి శివ,తదిత రులు పాల్గొన్నారు.


బంగారం ధరలు

manepally Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES
24 kt ₹ 1,42,750 10gms
22 kt ₹ 1,30,850 10gms
SILVER ₹ 2,02,900 1kg
Contact: 6309 111299 | 99120 10888

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వర మే పరిష్కరించాలి

-జిల్లా కలెక్ట ర్ అనురాగ్ జయంతి.

తెహెల్కా న్యూస్ భువనగిరి 26-10-2026.



సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్,రెవె న్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 127 అర్జీలను స్వీకరించారు.ప్రజావాణిలోవచ్చి న దరఖాస్తులను సంబంధిత అ ధికారులు పెండింగ్ లేకుండా ఎ ప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో వరి శీలించి పరిష్కరిం చాలన్నారు. అందులో రెవిన్యూశాఖ 65,సర్వే ల్యాం డ్స్ 13,హౌసింగ్ 10,వైద్య ఆరోగ్య శాఖ 6, పంచా యతీ 5,ఉపాధి కల్పన 4, జిల్లా పరిష త్ 4,మున్సి పాలిటీ 3, వ్యవసా యశాఖ 2,ఇరిగేషన్ 2,ఎల్.డి. యం,సివిల్ సప్లై,గ్రామీణా భివృ ద్ధి,సంక్షేమ, మైన్స్, మెడికల్ కాలే జీ,పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, విద్య, విద్యుత్,ఆర్ అండ్ బి,ఆర్టీసీ, డి.ఎల్.పి.ఓ,శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియ జేశారు.ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తు లు క్షేత్రస్థాయిలో పరిశీలించి పెండింగ్ లేకుండా ఎప్పటికపుడు డిస్పోస్ చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, డిప్యూటీ కలె క్టర్లు కృతిక,సాత్విక్,జెడ్పీ సీఈఓ శోభా రాణి,హౌసింగ్ పీడీ అలివే లు,వివిధ శాఖల జిల్లా అధికారు లు పాల్గొన్నారు.

పోచపల్లి పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



తెహెల్కా న్యూస్ భువనగిరి 26-10-2026.

పోచంపల్లి పట్టణంలోని ఎంపీడీ ఓ కార్యాలయంలో మండలానికి సంబం ధించిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్య క్రమంలో భువనగిరి నియోజకవ ర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని, అర్హులైన 38మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అంద జేశారు. ఈ సందర్భంగా పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని, అర్హు లైన ప్రతి ఒక్కరికీ సంక్షే మ పథకాల ఫలాలు అందించడ మే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో పోచంపల్లి, జూలూరు పిఎసి ఎస్ చైర్మన్లు పాక మల్లేష్ యాదవ్,కళ్లెం రాఘు వ రెడ్డి, సర్పంచులు, సీని యర్ నాయకులు, సంబంధిత శాఖల అధికారులు,లబ్ధిదారులు పాల్గొ న్నారు.

మహేశ్వరం వాటర్ ట్యాంకుల స్థలాన్ని కాపాడాలి

-ప్రజావాణిలో బీజేపీ నిరసన.. రేపటిలోపు సమస్య పరిష్కరిస్తామని ఎంఆర్ఓ హామీ

తెహెల్కా రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 26ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:



మహేశ్వరం గ్రామంలోని ప్రజల మంచినీటి వాటర్ ట్యాంకుల స్థలానికి సంబంధించిన వివాదాన్ని వెంటనే పరిష్కరించి,గ్రామ ఆస్తులను పరిరక్షించాలని బీజేపీ మహేశ్వరం గ్రామ శాఖ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రజావాణిలో నిరసన వ్యక్తం చేశారు.గత మూడు నెలలుగా కొనసాగుతున్న ఈ వివాదంపై బీజేపీ నాయకులు ఫిర్యాదు చేసినా 15 రోజులుగా స్పందన లేకపోవడంతో నిరసనకు దిగా రు. వాటర్ ట్యాంకుల స్థలంలోని ప్రహరీ గోడపై ‘కబ్రస్తాన్’ అని రాసిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామ ప్రజలకు తాగునీరు అందించే వాటర్ ట్యాంకులు, వాటి స్థలాన్ని కాపాడాల్సిన బాధ్యత సర్పంచ్‌పై కూడా ఉందని పేర్కొంటూ, ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.సర్వే నంబర్ 336కు సంబంధించిన రికార్డులు, స్థల హద్దులను పరిశీలించి చట్టప్రకారం సమస్యను పరిష్కరించాలని అధి కారులను కోరారు. దీనిపై ఎంఆర్ఓ రేపటి లోపు సమ స్యను పరిష్కరి స్తామని హామీ ఇవ్వడంతో బీజేపీ నాయ కులు నిరసన విరమిం చారు.ఈ కార్యక్రమం బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి వనంపల్లి శ్రవణ్ ఆధ్వర్యం లో జరిగింది.బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా కార్యదర్శి పాండు నాయక్,సీనియర్ నాయ కులు తింగరికారి నాగేశ్వర్ ప్రకాష్,ఆదిల్ల కుశలయ్య, మండల కార్య దర్శి మహేందర్,కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు చిందం జంగయ్య,రామోజీ, బొమ్మని జంగయ్య, శ్రీశైలం యాదవ్,దూసకంటి సాయినాథ్, భూత్ అధ్యక్షుడు దూసకంటి గణేష్, గాజుల శేఖర్, భీమనపల్లి రాజేష్, సందుల గణేష్ తదితరులు పాల్గొ న్నారు.గ్రామ ప్రజల తాగునీటి అవసరాలకు సంబం ధించిన వాటర్ ట్యాంకుల స్థలంతో పాటు గ్రామానికి చెందిన ఆస్తుల ను పరి రక్షించేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకో వాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.

సామాజిక ఉద్యమాలతో సమాజంలో మార్పు తీసుకొస్తున్న మంద కృష్ణ మాదిగ

కోదాడ ,అక్టోబర్ 26(తెహెల్కా న్యూస్)



ఎస్సీ వర్గీకరణ సాధనతో పాటు సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ చేస్తున్న సామా జిక ఉద్యమాలు అభినందనీ యమని కోదాడ కాంగ్రెస్ నాయకుడు రావెళ్ల కృష్ణారావు అన్నారు. సమాజంలో వెనుక బడిన వర్గాలకు న్యాయం జర గాలనే లక్ష్యంతో మంద కృష్ణ మాదిగ సాగి స్తున్న పోరాటాలు సామాజిక చైతన్యానికి దోహదప డుతున్నాయని పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను కోదాడ కాంగ్రెస్ నాయకుడు రావెళ్ల కృష్ణారావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ భేటీలో మంద కృష్ణ మాదిగ చేపడుతున్న సామాజిక ఉద్యమాలు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేస్తున్న కృషి గురించి ప్రస్తావించారు. సమాజంలో సమానత్వం సాధిం చాలన్న లక్ష్యంతో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తున్న మంద కృష్ణ మాదిగ సేవలను రావెళ్ల కృష్ణారావు అభినందిం చారు. దశాబ్దాలుగా సామాజిక వివక్ష, అసమానతలు ఎదుర్కొ ంటున్న వర్గాలకు న్యాయం జరగాలంటే నిరంతర సామాజిక చైతన్యం, ప్రజా స్వామ్యబద్ధమైన ఉద్యమాలు అవసరమని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయ పడ్డారు. అణగారిన వర్గాలకు విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం తదితర రంగాల్లో సముచిత అవకాశాలు లభించినప్పుడే సమాజం సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు.

స్మశాన వాటికలో కోట్ల రూపాయలు వ్యర్థం, అభివృద్ధి శూన్యం

-బిజెపి యువమోర్చా రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్


కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 26



ఆల్విన్ కాలనీ డివిజన్ బిజెపి అధ్యక్షులు చిన్నగా లొల్ల రాజు ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ లో ఉన్న హిందూ స్మశాన వాటిక మరియు రోడ్ల సమస్యలను పరిష్కరిం చాలని కోరుతూ బిజెపి యువమోర్చా రాష్ట్ర మాజీ ఉపాధ్య క్షులు కుమార్ యాదవ్, బిజెపి రాష్ట్ర నాయకులు నరేందర్ రెడ్డి, కమలాకర్ రెడ్డి మరియు స్థానిక నాయకులతో కలిసి సిఎంసి ఆల్విన్ కాలనీ (51) సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి ని కలిసి వినతిపత్రం అందజేశారు. సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ స్మశాన వాటిక సమస్య ఏండ్ల తరబడి ఉన్న ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడం బాధాకర మైన విషయం అన్నారు. కోట్ల రూపాయలు అభివృద్ధి పేరిట వచ్చినా పంచుకోవడమే తప్ప ప్రజలకు స్మశాన వాటికను అందుబాటులోకి తీసుకురాలేదు అన్నారు. ఎల్లమ్మబండ ప్రాంతంలో ఎవరు మరణి ంచిన కిలోమీటర్ల దూరం తీసుకెళ్లే దుస్థితి మరియు చివాట్లతో దహన సంస్కారాలు చేసుకునే దుస్థితి ఉంది అన్నారు. అందుబాటులో స్మశాన వాటిక ఉన్న అభివృద్ధికి నోచుకోక ప్రజలు అవస్థలు పడుతున్న వ్యవస్థలో మార్పు లేకపోవడం దుర్మార్గమైనది అన్నారు. ఇప్పటికైనా వెంటనే పూర్తి మరమ్మత్తులు చేసి స్మశాన వాటికను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. లేనిపక్షంలో స్మశాన వాటికలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్ర మాలను నిరసన కార్యక్ర మాలను తీవ్రతరం చేస్తాం అన్నారు. అలాగే డివిజన్లో రోడ్ల సమస్యలు కూడా పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా నాయకురాలు జ్యోతి, డివిజన్ బిజెపి నాయ కులు రమేష్, కమల్, ప్రవీణ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి కేసులో ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

ఇబ్రహీంపట్నం,అక్టోబర్ 26,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.



తేది 25.10.2026 రోజున రాత్రి సమయంలో ఫిలిం సిటీ ఎదురుగా బాలాజీ డాబా, దగ్గర్లో జాతీయ రహదారి -65 రోడ్డు పైన గంజాయి తో అనుమానాస్పదం గా తిరుగుతుండగా 1) మణికంఠ, 2) ప్రతాప్ లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి వారి వద్ద నుండి 168 గ్రాముల గంజాయి, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని రిమాండ్ కి పంపడం జరిగింది.

యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్.పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి, జిల్లా ఎస్పీ



తెహెల్కా న్యూస్ భువనగిరి26-10-2026.

యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సంద ర్భంగాయాదాద్రి డివిజన్ డీఎస్పీ శ్రీనివాస్ నాయుడు,సీఐలు, ఎస్ ఐలు తదితర అధికా రులు పాల్గొన్నారు.పోలీస్ స్టేషన్‌లోని జనరల్ డైరీ జీడీ పుస్తకం, వివిధ రికార్డులను పరిశీలించి,పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలు సుకున్నారు. పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతిని సమీక్షించి, వాటిని త్వరితగతిన పరిష్కరిం చేందుకు అవసరమైన చర్యలు తీసుకో వాలని పోలీస్ అధికారు లకు సూచించారు. స్టేషన్‌లోని వివిధ విభాగాల పని తీరును పరిశీలించడంతోపాటు, అనుమానిత వ్యక్తుల షీట్లు, రౌడీ షీట్లను తనిఖీ చేశారు.నేర ని యంత్రణకు సంబంధించిపోలీసు ల నిఘా ను మరింత పటిష్టం చే యాలని,శాంతిభద్రతల పరిరక్ష ణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బం దితో మాట్లాడి వారి విధుల నిర్వ హణ,ఎదురవుతున్న సమస్య లు,పోలీస్ స్టేషన్ పనితీరు తదితర అంశాలపై ఆరా తీశారు. పోలీస్ స్టేషన్ ఆవరణ తో పాటు పరిసరాలను పరిశీలించి,పరిశు భ్రతను పాటిస్తూ రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవ లు అందిస్తూ,నేరాల నియంత్ర ణకు సమర్థవంతంగా పనిచే యాల ని, విధుల పట్ల బాధ్యతా యుతంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ సిబ్బ ందికి సూచించారు.

జాతీయ క్రికెట్ పోటీలకు ఎంపికైన పల్లవికి సన్మానం




సూర్యాపేట ,అక్టోబర్26(తెహెల్కా న్యూస్)

జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారిణి మణిమద్దె పల్లవిని సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా సన్మానించారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని మహిళా సాధికారత కేంద్రం (డీహెచ్ఈడబ్ల్యూ) ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ నరసింహ పల్లవిని శాలువాతో సత్కరించి అభినందించారు. 'బేటీ బచావో.. బేటీ పడావో' లోగోతో కూడిన క్రీడా దుస్తులు, క్రికెట్ బూట్లను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమన్నారు. పట్టుదల, అంకితభావంతో సాధన చేసి పోటీల్లో ప్రతిభ చాటి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఎస్పీ నరసింహ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. పల్లవి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు, మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త చైతన్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమణ, ఫిజికల్ డైరెక్టర్ మీసాల కిరణ్, స్కూల్ అసిస్టెంట్ ప్రతాప్, పల్లవి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

హోమియోపతి డాక్టర్ బొమ్మ రవి బొమ్మ భాస్కర్ గార్లను సన్మానించిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి

(వరంగల్ అక్టోబర్ 26 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)



వరంగల్ హంటర్ రోడ్లో భద్రకాళి ఫంక్షన్ హాల్ లోజు6TV చానల్ ఆధ్వ ర్యంలో ఉమెన్ ఎక్స్ క్లూస్ అవార్డ్స్ 20 26 జిల్లా రమేష్ బాబు ఆధ్వ ర్యంలో ముఖ్య అతిథు లు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద రాజ నాల శ్రీహరి పలు శాఖల మరియు ఉత్తమ సేవలు డాక్టర్స్ ను మున్సి పాలిటీ సిబ్బందిలను సన్మానించినారు ఈ కార్యక్ర మంలో వరం గల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలె పాక ప్రసాద్

అన్యాయం జరిగిన భవన నిర్మాణ కార్మికులకు అండగా నిలుస్తున్న బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



కుత్బుల్లాపూర్ : అక్టోబర్ 26 : తెహెల్కా న్యూస్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని"దుండిగల్ ఏరియా లోని డబల్ బెడ్ రూమ్ లో" సివిల్ కాంటాక్ట్ వర్కర్స్, కిరణ్ మేస్త్రి, షాహేన్సా, సహిల్, ముగ్గురు భవన నిర్మాణ కాంటాక్ట్ సివిల్ కాంటాక్ట్స్ వర్క్ గత కొన్ని నెలలు నుంచి డబల్ బెడ్ రూమ్ లో సివిల్ కాంటాక్ట్ పని చేసేవారూ... డబల్ బెడ్ రూమ్ లలో ఉన్న ఓనర్ లు పనిచేయించుకొని ఈ ముగ్గురు భవనిర్మాణ కార్మికులకు వేతనం మొత్తం 62,500/- రూపాయలు ఇవ్వాల్సి ఉండగా అవి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండడం తో డబల్ బెడ్ రూమ్ లలో ఉన్న ఓనర్ లు నిర్లక్ష్యం వహిస్తూ ఆ వేతనం ఇవ్వకుండా ముగ్గురు కార్మికులను ఇబ్బంది పెట్టే వారు... వేతనం ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు డబుల్ బెడ్ రూములలో ఉన్న ఓనర్లు పని చేయించుకుని వేతనం ఇవ్వకుండా ఎన్నిసార్లు అడిగిన భవన నిర్మాణ సివిల్ కాంటాక్ట్ వర్కర్ ల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికులు తమకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యా యం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన డబల్ బెడ్ రూము లలో ఉండే ఓనర్ ల వద్దకు బయలుదేరి వారితో పలుమార్లు చర్చించి ముగ్గురు కార్మికులకు రావాల్సిన వేతనం మొత్తం 62,500/- రూపాయలు ఇప్పించడం జరిగింది... సివిల్ కాంటాక్ట్ భవన నిర్మాణ కార్మికులు మాట్లాడుతూ ఈ రోజుల్లో కూడా కార్మికులకు న్యాయం చేయడం లో ముందుండి ఏ ఒక్కరికి అన్యాయం జరిగినా ఊరుకునే ప్రసక్తే లేదని, ప్రతి కార్మికునికి న్యాయం చేస్తున్న రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు...ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, జగన్, సుదర్శన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

ఓట్ బచావో -- దేశ్ బచావో

-జనగామ డిసిసి అధ్యక్షురాలు ధనావతి డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్

-నవంబర్ 1న ఢిల్లీలో రాంలీలా మైదానంలో జరిగే భారీ నిరసనకు తరలిరావాలి

-ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డిని గెలిపించాలి

(జనగామ అక్టోబర్ 26 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)


జనగామ ఏఐసీసీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న "ఓట్ బచావో -- దేశ్ బచావో" కార్యక్రమంలో భాగంగా SIR ఫేస్ --III కార్యక్రమంపై జనగామ జిల్లా కేంద్రంలో డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనారా యణ అధ్యక్షతన ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐసీసీ పరిశీలకులు కేబీఆర్ నాయుడు మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న ఓటు చోరీపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. SIR ప్రక్రియ పేరుతో ఓటర్ల జాబితాలో అక్రమంగా మార్పులు, తొలగిం పులు జరిగే అవకాశం ఉందని ఆరోపించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న ఓట్లను లక్ష్యంగా చేసుకుని తొలగించేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఓటర్ల జాబితా పర్యవేక్షణ, శుద్ధీకరణ ప్రక్రియలో ఎన్నికల సంఘం పారదర్శ కంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఓటు చోరీకి సంబంధించిన అంశాల్లో ఎన్నికల సంఘం ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ వైఫల్యంపై కూడా ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. భువనగిరి ఎంపీ శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వా మ్యంలో ప్రతి ఓటుకు సమాన విలువ ఉందని, ప్రజల ఓటు హక్కును కాపాడటం ప్రతి రాజకీయ పార్టీతో పాటు ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. "ఓటు హక్కును కాపాడుకోవాలి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిం చాలి" అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహి స్తుందని తెలిపారు.కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, రాహుల్ గాంధీ ప్రజా సమస్య లపై నిరంతరం పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. అలాగే రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి ని గెలిపించాలని ప్రజలకు, పట్టభద్రుల ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. టీపీసీసీ కోఆర్డినేటర్ శ్రీ అరికెల నర్సారెడ్డి మాట్లాడుతూ ఓటు చోరీ, సీట్ చోరీ వంటి అక్రమాలకు పాల్పడుతూ బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అవినీతిని ప్రజలు గమనించాలని కోరారు. గ్రామ స్థాయి నుంచి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రజలకు ఈ అంశాలపై అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు. ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బస్వరాజు సారయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి ని గెలిపించాలని కోరారు. జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉందని, రాబోయే ఎన్నికల్లో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాల్లో విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపుని చ్చారు. నవంబర్ 1న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించనున్న భారీ నిరసన కార్యక్రమానికి జన గామ జిల్లా నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. అలాగే ఎల్ నినో ప్రభావం వల్ల వాతావరణ పరిస్థితుల్లో మార్పు లు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎల్ నినో ప్రభా వం, దాని వల్ల ప్రజలపై పడే ప్రభావాలపై గ్రామస్థాయి నుంచి ప్రజలకు అవగాహన కల్పిం చాలని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు పిలుపు నిచ్చారు.జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ SIR ఫేస్ -- IIIలో భాగంగా ప్రతి గ్రామం, ప్రతి వార్డు, ప్రతి బూత్ స్థాయిలో ఓటర్ల జాబితాను పరిశీలించాలని పిలుపు నిచ్చారు. అర్హులైన ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా



పనిచేయాలని సూచించారు. స్టేషన్ ఘనపూర్ SIR ప్రక్రియ ఇన్‌చార్జ్ శ్రీ దుద్దిళ్ల శ్రీనుబాబు మాట్లాడు తూ ఓటు చోరీపై ప్రజలు అవగాహన కలిగి ఉండాల ని సూచించారు. అలాగే SIR ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ ఓటు చోరీ, అవకతవకలకు సంబం ధించి జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమంగా భారతీయుల ఓట్లను తొలగించడం ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయడమేనని అన్నారు. అదేవిధంగా ఎల్ నినో ప్రభావం, దాని వల్ల సంభవించే వాతావరణ మార్పులు, ప్రజలపై పడే ప్రభావాలపై గ్రామస్థాయి నుంచి ప్రజలకు అవగా హన కల్పించాల్సిన అవసరం ఉందని డాక్టర్ లక్ష్మీనా రాయణ నాయక్ సూచించారు. ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండేలా సంబం ధిత అంశాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్మన్ కడకంచి బాలమణి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ వేముల సత్యనారా యణ రెడ్డి, కంచ రాములు,డాక్టర్ రాజమౌళి,పట్టణ అధ్యక్షులు డోర్నాల వెంకటేశ్వర్లు, డీసీసీ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, కొత్త కరుణాకర్ రెడ్డి, కీసర దిలీప్ రెడ్డి, ఉడత రవి,అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు వేముల మల్లేష్, బడికే ఇందిరా, లోకుంట్ల ప్రవీణ్,మజీద్ అప్సర్,జాయ మల్లేష్, ఆర్టీఏ మెంబర్ అభి, మేకల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

వరంగల్ జిల్లా, శాయంపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి కుర్రు కుమార స్వామికి ఏసీబీ కేసులో శిక్ష

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్‌తెహెల్కా న్యూస్



వరంగల్ జిల్లా, శాయంపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి కుర్రు కుమార స్వామికి ఏసీబీ కేసులో శిక్ష పడింది. 26.10.2024న, వరంగల్ జిల్లాలోని ఎస్‌పీఈ & ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయమూర్తి మూడవ అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి క్షమా దేశ్‌పాండే , క్రైమ్ నంబర్ 10/ACB-WRL/ 2008 (కేసు నంబర్ C.C. 05/2024)లో తీర్పు వెలువ రించారు. ఈ కేసులో నిందితుడైన శాయంపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి కుర్రు కుమార స్వామి ని, అవినీతి నిరోధక చట్టం (Prevention of Corruption Act, 1988)లోని సెక్షన్ 7 మరియు సెక్షన్ 13(2) (సెక్షన్ 13(1)(d)తో కలిపి) కింద దోషిగా నిర్ధారించారు. ఆయనకు రెండేళ్ల కఠిన కారాగార శిక్ష రూ. 10,000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.గతంలో, 06.09.2008న, శాయం పేట గ్రామ పంచాయతీ కార్యదర్శి కుర్రు కుమార స్వామి, ఫిర్యాదుదారుని వద్ద నుండి రూ. 4,000 లంచం డిమాండ్ చేసి స్వీకరించారు. పశువైద్యశాల (Veterinary Dispensary) నడుస్తున్న భవనానికి సంబంధించి సుమారు రూ. 25,500 అద్దె బిల్లును సిద్ధం చేసి, ఆ మొత్తానికి చెక్కును ఫిర్యాదుదారునికి ఇచ్చేందుకు ఆయన ఈ లంచాన్ని తీసుకున్నారు. టోల్ ఫ్రీ నంబర్ – 1064 ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసినట్లయితే, చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ '1064'ను సంప్రదించవచ్చు. అలాగే, వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ (Telangana ACB), మరియు ఎక్స్/ట్విట్టర్ (Telangana ACB) వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా కూడా తెలంగాణ ఏసీబీని సంప్రదించవచ్చు. ఏసీబీని సంప్రదించడానికి వీలుగా, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మరియు ప్రజలకు అందుబాటులో ఉండే ప్రధాన ప్రదేశాల్లో ఏసీబీకి సంబంధించిన క్యూఆర్ కోడ్ (QR Code) ప్రదర్శించబడింది. ఫిర్యాదుదారుని పేరు వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.

బిజినెస్

ఫ్లైట్ క్యాన్సిల్ అయితే జీఎస్‌టీ రిఫండ్.. విమానయాన సంస్థకు ఊరట



విమాన ప్రయాణాలు రద్దయితే జీఎస్‌టీ రిఫండ్ పొందే అంశంపై జీఎస్‌టీ అపిలేట్ ట్రైబ్యునల్ (జీఎస్‌టాట్) ఎర్నాకుళం బెంచ్ ఒక కీలక తీర్పును వెలువరించింది. కొవిడ్-19 సమయంలో రద్దయిన విమాన టికెట్లపై చెల్లించిన పన్నును ఎయిర్‌లైన్ కంపెనీలు రిఫండ్ క్లెయిమ్ చేసుకోవచ్చని స్పష్టం చేసింది. ఈ మేరకు సింగపూర్ ఎయిర్‌లైన్స్‌కు అనుకూలంగా అక్టోబర్ 16న ట్రిబ్యునల్ తీర్పునిచ్చింది. కొవిడ్ నిబంధనల కారణంగా అక్టోబర్ 2019 నుంచి మార్చి 2021 మధ్య కాలంలో పలు సింగపూర్ ఎయిర్‌లైన్స్ విమానాలు రద్దయ్యాయి. దీంతో ఆయా టికెట్లకు సంబంధించి ప్రయాణికులకు టికెట్ ఛార్జీలతో పాటు పూర్తి జీఎస్‌టీ మొత్తాన్ని ఎయిర్‌లైన్ వెనక్కి ఇచ్చేసింది. ఆ తర్వాత తాను ప్రభుత్వానికి చెల్లించిన రూ. 45.92 లక్షల జీఎస్‌టీ నిధులను రిఫండ్ చేయాలని ఎయిర్‌లైన్ దరఖాస్తు చేసుకోగా పన్ను అధికారులు తిరస్కరించారు. అయితే, ప్రయాణికులపై భారం పడకుండా తాము తీసుకున్న చర్యలను పేర్కొంటూ స్పష్టమైన సాక్ష్యాలతో ఎయిర్‌లైన్ సంస్థ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించింది. పరిశీలించిన జీఎస్‌టాట్.. అధికారుల నిర్ణయాన్ని తోసిపుచ్చింది. జీఎస్‌టీ మొత్తాన్ని వడ్డీ సహా రెండు వారాల్లోగా ఎయిర్‌లైన్‌కు చెల్లించాలని అధికారులను ఆదేశించింది. ప్రయాణికులకు నేరుగా రిఫండ్ వస్తుందా? ఈ తీర్పు ఎయిర్‌లైన్ కంపెనీలకు ప్రభుత్వం నుంచి పన్ను తిరిగి పొందే హక్కుకు సంబంధించినది.

చమురు ధరలకు బ్రేక్.. ఒక్కరోజే 2 శాతానికి పైగా పతనం!



అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు దిగొచ్చాయి. అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గవచ్చన్న ఆశలు ఇంధన మార్కెట్‌కు ఊరటనిచ్చాయి. ఇటీవల ఆరు నెలల గరిష్ఠ స్థాయిలకు చేరిన చమురు ధరలు సోమవారం 2 శాతానికి పైగా పడిపోయాయి. అయితే, సౌదీ అరేబియాపై దాడులు కొనసాగుతుండటంతో సరఫరాపై ఆందోళనలు ఇంకా తొలగలేదు. బ్రెంట్ క్రూడ్ ధర ఒక దశలో 2.29 శాతం తగ్గి బ్యారెల్‌కు 114.04 డాలర్లకు చేరింది. ఉదయం 10.20 గంటల సమయానికి 1.95 శాతం నష్టంతో 114.44 డాలర్ల వద్ద ట్రేడయింది. అమెరికా వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (డబ్ల్యూటీఐ) ధర 2.49 శాతం తగ్గి 100.69 డాలర్లకు పడిపోయింది. అమెరికా నిర్ణయంపై ఉత్కంఠ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదివారం కీలక ప్రకటన చేశారు. ఇరాన్‌తో ఒప్పందం కుదుర్చుకోవాలా? లేక సైనిక చర్యలను తిరిగి ప్రారంభించాలా? అనే విషయంపై త్వరలో నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. దీంతో పశ్చిమాసియాలో పరిస్థితులపై మార్కెట్లు అప్రమత్తంగా ఉన్నాయి. ఇరాన్, హౌతీ తిరుగుబాటుదారుల నుంచి అమెరికాకు వస్తున్న హెచ్చరికలు కూడా ఆందోళన పెంచుతున్నాయి. సౌదీపై దాడులతో సరఫరాకు ముప్పు యెమెన్‌లో సౌదీ అరేబియా, ఇరాన్ మద్దతున్న హౌతీ తిరుగుబాటుదారుల మధ్య ఘర్షణలు వారాంతంలో తీవ్రరూపం దాల్చాయి. రియాద్‌లోని కింగ్ ఖాలిద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని లక్ష్యంగా చేసుకున్నట్లు హౌతీలు ప్రకటించారు. సనాపై సౌదీ దాడులకు ప్రతీకారంగా ఈ చర్య చేపట్టినట్లు వెల్లడించారు. మరోవైపు, మధ్యప్రాచ్యం నుంచి ముడిచమురు ఎగుమతులు యుద్ధానికి ముందు స్థాయిలకు దగ్గరగా చేరుకున్నాయి. అయినప్పటికీ, పర్షియన్ గల్ఫ్‌ను అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానించే కీలక సముద్ర మార్గంపై ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఇరాన్‌పై దాడులు జరిగే అవకాశాలపై వార్తలతో గత శుక్రవారం బ్రెంట్ ధర ఏప్రిల్ తర్వాత అత్యధిక స్థాయికి చేరింది. ఈ ఏడాది ఇప్పటివరకు దాదాపు 90 శాతం పెరిగిన ధరలు తాజాగా కొంత తగ్గాయి.

ఉద్యోగులకు దీపావళి కానుక: క్యాష్, వోచర్, గిఫ్ట్ కార్డ్.. ఏది ఎక్కువ ప్రయోజనకరం?



పండుగల సీజన్ వచ్చేసింది. ముఖ్యంగా దీపావళి సమీపిస్తుండటంతో ఉద్యోగులకు బహుమతులు, బోనస్‌లు ఇచ్చేందుకు కంపెనీలు సిద్ధమవుతున్నాయి. ఈ క్రమంలో నగదు, బ్రాండ్ వోచర్లు, మల్టీ-బ్రాండ్ గిఫ్ట్ కార్డుల రూపంలో కానుకలు ఇవ్వడం సాధారణంగా మారింది. చూడటానికి వీటన్నింటి విలువ ఒకేలా అనిపించినా, వాటి వాడకం, సౌలభ్యం, పన్ను నిబంధనల పరంగా వాటి వాస్తవ ప్రయోజనాల్లో గణనీయమైన తేడాలుంటాయి. ఉద్యోగులకు ఏది ఎక్కువ విలువను అందిస్తుందనే దానిపై ఇప్పుడు విస్తృతమైన చర్చ జరుగుతోంది.నగదు: పూర్తి స్వేచ్ఛ, కానీ పన్ను భారంకానుకగా నగదు స్వీకరించడం వల్ల ఉద్యోగికి పూర్తి స్వేచ్ఛ లభిస్తుంది. ఆ డబ్బును తమకు నచ్చిన విధంగా ఖర్చు చేసుకోవచ్చు, రోజువారీ అవసరాలకు వాడుకోవచ్చు లేదా పొదుపు చేసుకోవచ్చు. అయితే, ఇందులో ఒక ప్రధాన ప్రతికూలత ఉంది. కంపెనీలు ఇచ్చే నగదు బహుమతులను సాధారణంగా జీతంలో భాగంగా పరిగణిస్తారు. దీంతో ఆదాయపు పన్ను నిబంధనల ప్రకారం దీనిపై పన్ను చెల్లించాల్సి వస్తుంది. అంటే, చేతికి వచ్చిన మొత్తం విలువ కంటే నికరంగా అందే ప్రయోజనం తక్కువగా ఉంటుంది. ఉదాహరణకు, రూ.10,000 నగదు కానుకగా వస్తే, పన్ను పోను మిగిలిన మొత్తమే ఉద్యోగికి దక్కుతుంది.బ్రాండ్ వోచర్లు: అదనపు డిస్కౌంట్లు, కానీ పరిమితులు కొన్ని కంపెనీలు పెద్దమొత్తంలో కొనుగోలు చేయడం ద్వారా నిర్దిష్ట బ్రాండ్‌లకు సంబంధించిన వోచర్లను డిస్కౌంట్‌పై పొంది, వాటిని ఉద్యోగులకు అందిస్తాయి. దీనివల్ల ఉద్యోగులు ఆ బ్రాండ్ ఉత్పత్తులను కొనుగోలు చేసేటప్పుడు కాస్త ఎక్కువ ప్రయోజనం పొందవచ్చు. అయితే, దీని వాడకం ఆ ఒక్క బ్రాండ్‌కు మాత్రమే పరిమితం. ఉద్యోగికి ఆ బ్రాండ్‌లో కొనుగోలు చేసే ఆసక్తి లేకపోతే ఆ వోచర్ నిరుపయోగంగా మారుతుంది. అంతేకాకుండా, ఈ వోచర్లకు గడువు తేదీ ఉంటుంది. ఆ లోపు వాడకపోతే మొత్తం విలువ వృథా అవుతుంది. కొన్నిసార్లు వోచర్‌లోని పూర్తి మొత్తాన్ని ఒకేసారి వాడలేక మిగిలిపోయిన బ్యాలెన్స్ కూడా వృథా అయ్యే ప్రమాదం ఉంది. దీనిని 'బ్రేకేజ్' అంటారు.

స్పోర్ట్స్

విరాట్, రోహిత్‌ల తర్వాతి సూపర్‌స్టార్ వచ్చేశాడు.. యువ ఆటగాడిపై క్లూసెనర్ ప్రశంసలు!



భారత క్రికెట్‌లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ శకం తర్వాత ఎవరు ఆ స్థాయికి ఎదుగుతారనే చర్చ సాగుతోంది. ఈ నేపథ్యంలో దక్షిణాఫ్రికా మాజీ ఆల్‌రౌండర్ లాన్స్ క్లూసెనర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. భారత క్రికెట్ తర్వాతి సూపర్‌స్టార్ ఇప్పటికే వచ్చేశాడని, యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీని ఉద్దేశించి పేర్కొన్నాడు. మరోవైపు శుభ్‌మన్ గిల్ భారత జట్టును చాలా ఏళ్ల పాటు ముందుండి నడిపించగలడని విశ్వాసం వ్యక్తం చేశాడు.అబుదాబి టీ10 లీగ్‌లో అరేబియన్ ఏసెస్ జట్టుకు ప్రధాన కోచ్‌గా వ్యవహరిస్తున్న క్లూసెనర్.. ఓ కార్యక్రమం సందర్భంగా ఐఏఎన్ఎస్‌తో మాట్లాడాడు. కోహ్లీ, రోహిత్ భారత క్రికెట్‌కు చేసిన సేవలను గుర్తు చేస్తూనే, దిగ్గజ ఆటగాళ్లు తప్పుకున్నంత మాత్రాన ఆట ఆగిపోదని అన్నాడు."విరాట్, రోహిత్ గతంలో ఎంత గొప్పగా ఆడినా.. సరైన సమయం వచ్చినప్పుడు వారు ఆటకు వీడ్కోలు పలకాల్సిందే. కానీ క్రికెట్ గొప్పదనం ఏమిటంటే.. అది నిరంతరం కొనసాగుతుంది. ఒక్కోసారి మరింత బలపడుతుంది కూడా" అని క్లూసెనర్ పేర్కొన్నాడు.సచిన్ టెండూల్కర్ రికార్డులను ఎవరూ బద్దలు కొట్టలేరని గతంలో అనుకునేవారని, కానీ ఇప్పుడు ఆ రికార్డులకు కూడా సవాళ్లు ఎదురవుతున్నాయని గుర్తు చేశాడు. ఆటగాళ్లు వస్తుంటారు, వెళుతుంటారని.. దిగ్గజాలు ఆటకు దూరమైనప్పుడు బాధ కలిగినా, వారి స్థానంలోకి రావడానికి యువకులు సిద్ధంగా ఉంటారని వివరించాడు.గిల్‌పై విశ్వాసం శుభ్‌మన్ గిల్‌ను క్లూసెనర్ ప్రశంసలతో ముంచెత్తాడు. బ్యాటర్‌గా గిల్ అద్భుతమైన ఆటగాడని, నాయకుడిగా కూడా తనదైన ముద్ర వేయగలడని అన్నాడు. అయితే బ్యాటర్‌గా తన పాత్రను, కెప్టెన్‌గా తన బాధ్యతలను వేర్వేరుగా చూడటం గిల్‌కు కీలకమని సూచించాడు. "గిల్ సరైన వ్యక్తి అనే విషయంలో నాకు ఎలాంటి సందేహం లేదు. బ్యాటింగ్‌లో అతడు అద్భుతమైన సూపర్‌స్టార్. బ్యాటర్‌గా, కెప్టెన్‌గా వేర్వేరు పాత్రలను నిర్వహించడం గిల్ నేర్చుకోవాలి. గొప్ప కెప్టెన్లంతా ఈ విషయంలో విజయం సాధించారు" అని తెలిపాడు. కెప్టెన్సీ అనేది నిరంతరం నేర్చుకునే ప్రక్రియ అని, అనుభవజ్ఞులైన నాయకులు కూడా రోజూ కొత్త విషయాలు నేర్చుకుంటారని క్లూసెనర్ పేర్కొన్నాడు. సీనియర్ల సలహాలు తీసుకుంటూ గిల్ తన నాయకత్వ శైలిని అభివృద్ధి చేసుకోవాలని అభిప్రాయపడ్డాడు. అతడు రాబోయే ఎన్నో ఏళ్ల పాటు భారత క్రికెట్‌కు ధైర్యంగా, లక్ష్యంతో సేవలందిస్తాడని ఆశాభావం వ్యక్తం చేశాడు. తర్వాతి తరం సిద్ధంగా ఉంది! కోహ్లీ, రోహిత్ వంటి ఆటగాళ్లు జట్టుకు దూరమైతే ఏర్పడే ఖాళీని భర్తీ చేయడం ఏ జట్టుకైనా సవాలేనని క్లూసెనర్ పేర్కొన్నాడు. దక్షిణాఫ్రికా కూడా గతంలో తన దిగ్గజ ఆటగాళ్ల విషయంలో ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొందని గుర్తు చేశాడు. అయితే ఆటగాళ్ల రిటైర్మెంట్లను క్రికెట్‌కు ముప్పుగా చూడకూడదని, అది ఆటలో సహజమైన పరిణామమని పేర్కొన్నాడు. భారత క్రికెట్‌లో తదుపరి తరం ఆటగాళ్లు ఇప్పటికే ఎదుగుతున్నారని చెప్పడానికి వైభవ్ సూర్యవంశీనే ఉదాహరణగా చూపించాడు. "భారత్ తర్వాతి సూపర్‌స్టార్ కోసం ఎక్కడికో చూడాల్సిన అవసరం లేదు. సూర్యవంశీ లాంటి యువ ఆటగాడు మన ముందే ఉన్నాడు" అని క్లూసెనర్ వ్యాఖ్యానించాడు.

నాలుగేళ్ల తర్వాత రీఎంట్రీ.. తడబడుతున్న భువీకి బౌలింగ్ కోచ్ మోర్కెల్ విలువైన సూచనలు!



న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌లో భారత సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ తడబడుతున్నా.. బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ అతడికి అండగా నిలిచాడు. బయటి నుంచి వచ్చే విమర్శలు, అంచనాల గురించి ఆలోచించకుండా తన సహజశైలిలో బౌలింగ్ చేయాలని సూచించాడు. ఒక్కో మ్యాచ్‌తో లయ అందుకుంటాడని ధీమా వ్యక్తం చేశాడు. నాలుగేళ్ల విరామం తర్వాత భారత టీ20 జట్టులోకి తిరిగొచ్చిన భువనేశ్వర్‌కు ఆరంభం ఆశించిన స్థాయిలో సాగలేదు. న్యూజిలాండ్‌తో తొలి రెండు టీ20ల్లో తన కోటా ఓవర్లలో వరుసగా 49, 50 పరుగులు సమర్పించుకున్నాడు. 12.37 ఎకానమీతో భారత బౌలర్లలో అత్యధిక పరుగులు ఇచ్చిన బౌలర్‌గా నిలిచాడు. మంగళవారం జరగనున్న మూడో టీ20కి ముందు మోర్కెల్ మీడియాతో మాట్లాడాడు. నాలుగేళ్ల తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగొచ్చిన ఆటగాడిపై అంచనాలు ఎక్కువగా ఉంటాయని, వాటిని పక్కన పెట్టాలని భువనేశ్వర్‌కు చెప్పినట్లు వెల్లడించాడు. ఐపీఎల్‌లో అతడు అద్భుతంగా రాణించాడని, అయితే అంతర్జాతీయ క్రికెట్ పూర్తిగా భిన్నమని పేర్కొన్నాడు. జాతీయ జట్టులోకి ఎంపిక చేయడానికి ముందు భువనేశ్వర్‌కు సాధన చేసేందుకు నెల రోజుల సమయం మాత్రమే లభించిందని మోర్కెల్ వివరించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో చిన్న పొరపాట్లకూ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని చెప్పాడు. అతడి నైపుణ్యం, అనుభవంపై తనకు నమ్మకం ఉందన్నాడు. కొన్ని మ్యాచ్‌ల్లో స్థిరపడేందుకు సమయం ఇవ్వాలని సూచించాడు. గత రెండు ఐపీఎల్ సీజన్లలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున భువనేశ్వర్ 45 వికెట్లు పడగొట్టాడు.

అమ్మ చేతి వంట కోసం.. టూర్ నుంచి రాకముందే సచిన్ ఏం చేసేవారో తెలుసా?



ఎన్ని రోజులు బయట తిరిగినా, ఇంటి భోజనం ఇచ్చే అనుభూతి వేరు. ముఖ్యంగా అమ్మ చేతి వంటకు ఏదీ సాటిరాదనిపిస్తుంది. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌కు కూడా అమ్మ చేతి వంట అంటే ఎంతో ఇష్టం. సుదీర్ఘ క్రికెట్ పర్యటనల నుంచి ఇంటికి తిరిగి వచ్చే ముందు, తనకు ఇష్టమైన వంటకాలు సిద్ధం చేయమని అమ్మను కోరేందుకు ఆయన ఏం చేసేవారో తాజాగా ఓ వీడియో ద్వారా పంచుకున్నారు. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సుదీర్ఘ పర్యటనల్లో ఉన్నప్పుడు అమ్మ చేతి వంటను చాలా మిస్ అయ్యేవాడినని సచిన్ గుర్తుచేసుకున్నారు. అందుకే, పర్యటన ముగించుకుని ఇంటికి బయలుదేరడానికి రెండు మూడు రోజుల ముందే అమ్మకు ఫోన్ చేసేవాడినని తెలిపారు. తనకు ఇష్టమైన మహారాష్ట్ర సంప్రదాయ వంటకాలైన వరణ్ భాత్ (పప్పు అన్నం), బటాటా భాజీ (బంగాళదుంప కూర), రొయ్యల కూర వంటివి సిద్ధం చేయమని అడిగేవాడినని చెప్పారు. తన తల్లి వంట రెసిపీలు ఇంట్లో అందరికీ తెలిసినా, ఆమె చేతితో చేస్తే వచ్చే రుచి మాత్రం వేరని సచిన్ అన్నారు. "మా అమ్మలా ఎవరూ వండలేరు" అని ఆయన పేర్కొన్నారు. ఆ భోజనంలో కాస్త నెయ్యి వేసుకుని చేత్తో తింటుంటే ఆ మజాయే వేరని సచిన్ ఉత్సాహంగా వివరించారు.

భోగి'లో అనుపమ డబ్బింగ్ అద్భుతం.. 1960ల యాసలో అదరగొట్టిందన్న సంపత్ నంది!





యంగ్ హీరో శర్వానంద్ ప్రధాన పాత్రలో, దర్శకుడు సంపత్ నంది తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ డ్రామా 'భోగి'. ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న అనుపమ పరమేశ్వరన్‌పై దర్శకుడు సంపత్ నంది ప్రశంసల వర్షం కురిపించారు. సినిమాలోని తన పాత్రకు అనుపమ సొంతంగా డబ్బింగ్ చెప్పడమే కాకుండా, అత్యంత కష్టమైన యాసను కూడా అద్భుతంగా పలికిందని కొనియాడారు. సోమవారం, అనుపమ డబ్బింగ్ చెబుతున్న ఒక వీడియో క్లిప్‌ను సంపత్ నంది తన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. "1960ల నాటి గ్రామీణ యాసలో డబ్బింగ్ చెప్పడం అంత సులభం కాదు. కానీ, అనుపమ చాలా సునాయాసంగా చేసి చూపించింది. కందుల సులోచన రాణి అద్భుతం" అంటూ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని నవంబర్ 12న విడుదల చేయనున్నట్లు కూడా ఆయన స్పష్టం చేశారు. 'భోగి' చిత్రంలో అనుపమ 'కందుల సులోచన రాణి' అనే ఒక విభిన్నమైన పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే విడుదలైన ఆమె క్యారెక్టర్ పోస్టర్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. గ్రామీణ యువతిగా, కాళ్లకు చెప్పులు లేకుండా మట్టి దారిలో నడుస్తూ, తలపై మోదుగ ఆకులతో నిండిన బుట్టతో కనిపించిన ఆమె లుక్ పాత్రపై ఆసక్తిని పెంచింది. ఈ చిత్రంలో ఆమె ప్రకృతితో మమేకమై జీవించే, మోదుగ ఆకులతో విస్తరాకులు కుట్టి జీవనం సాగించే మహిళగా కనిపించనుందని సమాచారం. 1960ల నేపథ్యంలో తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లోని ఓ కల్పిత గ్రామంలో జరిగే పీరియడ్ యాక్షన్ డ్రామాగా 'భోగి' రూపుదిద్దుకుంటోంది. ఈ సినిమాలో శర్వానంద్ 'గంగ' అనే పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తుండగా, డింపుల్ హయతి మరో కీలక పాత్ర పోషిస్తున్నారు. కిరణ్ కుమార్ మన్నె ప్రొడక్షన్ డిజైనర్‌గా, కిశోర్ కుమార్ అరోకియా సినిమాటోగ్రాఫర్‌గా, భీమ్స్ సిసిరోలియో సంగీత దర్శకుడిగా పనిచేస్తున్నారు. ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో నవంబర్ 12న పాన్-ఇండియా స్థాయిలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

మా కాపురంలోకి మూడో వ్యక్తి.. నా భార్యను ఎవరో రెచ్చగొడుతున్నారు: గోవిందా

బాలీవుడ్ సీనియర్ నటుడు గోవిందా, ఆయన భార్య సునీత అహుజా మధ్య కొంతకాలంగా విభేదాలు నడుస్తున్న విషయం తెలిసిందే. గోవిందా తన సహనటి కోమల్ రాణి స్వర్ణకర్‌తో సన్నిహితంగా ఉండడంపై సునీత తీవ్ర ఆరోపణలు చేయడంతో వారి బంధం వార్తల్లో నిలిచింది. నెలలుగా సాగుతున్న ఈ ప్రచారంపై గోవిందా ఎట్టకేలకు మౌనం వీడారు. తన భార్యను ఎవరో కావాలనే తప్పుదోవ పట్టిస్తున్నారని, ఇద్దరి మధ్య ఓ పెద్ద గేమ్ ఆడుతున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏబీపీ లైవ్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో గోవిందా ఈ అంశంపై స్పందించారు. "ప్రస్తుతం ప్రజలు ఏమంటున్నారనే దానిపై నేను దృష్టి పెట్టడం లేదు. దేశవ్యాప్తంగా, ముఖ్యంగా మహిళలు ఇలాగే స్పందిస్తున్నారు. నేను మహిళల స్పందనను ఎప్పుడూ వ్యతిరేకించను. నేను మౌనంగా, గౌరవంగా ఉంటాను. ఎందుకంటే ఈ దశ ముగిశాక కూడా గాయాలు మిగిలిపోకూడదని నేను కోరుకుంటున్నాను" అని తెలిపారు. "ఇలాంటి పరిస్థితి వస్తుందని నేను ఏడెనిమిదేళ్ల క్రితమే ఊహించాను. ఇప్పుడు మేమంతా ఆ వలయంలోనే చిక్కుకున్నాం. నా పేరుతో చెడ్డపేరు ఎప్పుడూ ముడిపడి ఉంటుంది. నా భార్యను ఎవరో ప్రభావితం చేస్తున్నారు. ప్రతి ఇంట్లోనూ ఇలాంటి సమయం వస్తుంది. సన్నిహితులు సైతం ఇతరుల మాటలకు ప్రభావితమవుతారు" అని గోవిందా ఆవేదన వ్యక్తం చేశారు. తన భార్య సునీత వల్లే తాను జీవితంలో, కెరీర్‌లో ఉన్నత స్థాయికి చేరుకున్నానని ఆయన స్పష్టం చేశారు. "నా తల్లి ఆశీస్సులు, నా భార్య అదృష్టం వల్లే నేను ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నాను. ఆమె వల్లే నేను ఎప్పుడూ వెనక్కి తిరిగి చూసుకోలేదు. అలాంటి ఆమె పరువుకు నేను ఎప్పటికీ భంగం కలిగించను" అని అన్నారు. తన భార్యను రెచ్చగొడుతున్న వారు అలసిపోయి వదిలేసే వరకు తాను ఆమె ఆరోపణలను మౌనంగా భరిస్తానని గోవిందా తెలిపారు. "వాళ్లు అలసిపోయి, గోవిందాతో తప్పుగా పెట్టుకున్నామని గ్రహించే వరకు నేను ఇలాగే ఉంటాను. ఈ దశ దాటిపోయాక,



వెంకీ-త్రివిక్రమ్ 'ఆదర్శ కుటుంబం' చిత్రానికి సెన్సార్ పనులు పూర్తి





విక్టరీ వెంకటేశ్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం: 47 – ఏకే 47'. ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. చిత్రానికి సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (జదీఖీజ) ఖ/ూ సర్టిఫికెట్ జారీ చేసింది. అక్టోబర్ 30న సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ అధికారికంగా ప్రకటించింది. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా వెల్లడిస్తూ, "క్రైమ్, కామెడీ, యాక్షన్, ఫ్యామిలీ ఫన్ అన్నీ ఒకేచోట.. ఇది మిస్ చేయలేని ఫ్యామిలీ ఎంటర్‌టైనర్" అని నిర్మాణ సంస్థ పేర్కొంది. వాస్తవానికి ఈ చిత్రాన్ని మొదట అక్టోబర్ 2న, ఆ తర్వాత అక్టోబర్ 9న విడుదల చేయాలని భావించినప్పటికీ, తాజాగా అక్టోబర్ 30 తేదీని ఖరారు చేశారు. వెంకటేష్ హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వం వహిస్తున్న తొలి చిత్రం కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. గతంలో వెంకటేష్ నటించిన బ్లాక్‌బస్టర్ 'నువ్వు నాకు నచ్చావ్' చిత్రానికి త్రివిక్రమ్ రచయితగా పనిచేయడం విశేషం. ఆ సినిమా ఎంతటి ఘన విజయం సాధించిందో తెలిసిందే. దీనికి తోడు, వెంకటేశ్ చివరి చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం' కూడా భారీ విజయం సాధించడంతో ఈ సినిమాపై అంచనాలు రెట్టింపయ్యాయి. ఈ చిత్రంలో వెంకటేష్‌కు జోడీగా 'కేజీఎఫ్' ఫేమ్ శ్రీనిధి శెట్టి నటిస్తోంది. ఇటీవల ఆమె పాత్ర 'స్వర్ణ'ను పరిచయం చేస్తూ విడుదల చేసిన వీడియోకు మంచి స్పందన వచ్చింది. అందులో వెంకటేశ్ పాత్ర చిట్టిబాబు, "ఈ ఆడాళ్లకి ఆటిట్యూడ్ తప్ప గ్రాటిట్యూడ్ ఉండదు" అంటూ చెప్పే సంభాషణలు ఆకట్టుకున్నాయి. అలాగే, ఈ సినిమాలో యంగ్ హీరో నారా రోహిత్ కూడా ఓ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఆయన పోస్టర్‌ను బట్టి పోలీస్ అధికారి పాత్రలో కనిపించవచ్చని ప్రచారం జరుగుతోంది. మొత్తం మీద, ఎన్నో అంచనాల మధ్య ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com